నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644
సంచిక 13 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | జూలై 12, 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

**ఆటవెలది**

సమయమంతగూడ స్వామిచెంతన జేరి
వేడుకొనుట మేలు వేయిమార్లు
సమయపాలనమును సద్వినియోగమ్ము
చేసుకున్న మేలు చేటుగాదు
మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్)
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


## కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

● మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచాలని ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాలు ● గేట్లు మూస్తేనే నీరు ఎత్తి పోయడానికి అవకాశం ● గేట్లు మూస్తే ప్రాజెక్ట్ కొట్టుకు పోతుందని హెచ్చరిక ● ప్రజలను తప్పదోవ పట్టించేలా ఈటెల వ్యాఖ్యలు ● బిఆర్ఎస్ నేతల సూచనలతోనే మాట మార్చిన ఈటెల ● జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి అనుమతి తెస్తే అభ్యంతరం లేదు ● ఈటెల, బిఆర్ఎస్ నేతలకే నిర్వహణ బాధ్యత అప్పగిస్తా ● మీడియా సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ



2లో

## సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

**హైదరాబాద్‌లో తొలి సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ హబ్**
**టీ-వర్క్స్‌లో హబ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు**




హైదరాబాద్,జూలై 11 : సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ కెమికల్ మెకానికల్ పాలిషింగ్ ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శనివారం

మిగతా2లో...



## వియత్నాంలో ఘోర ప్రమాదం

**పర్యాటక బోటు బోల్తా పడి 19మంది జలసమాధి**
**పలువురు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స**
**విహార యాత్రకు వెళ్లిన తెలుగువాలో పలువురు మృతి**
**మృతుల్లో కడప, మచిలీపట్నలంకు చెందిన వారు**
**రంగంలోకి దిగిన భారత ఎంబసీ..హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు**

హనోయ్,జూలై 11 : వియత్నాంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు

మిగతా2లో...

## పోక్సో కేసు పెట్టారని ఆరుగురి దారుణ హత్య

హైదరాబాద్,జూలై 11 : రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో శనివారం తెల్లవారుజామున దారుణం జరిగింది. మండల కేంద్రంలోని దైవాలగూడ గ్రామంలో రాజ్‌కుమార్ (28)

మిగతా2లో...



## ప్రముఖ సింగర్ జానకి కన్నుమూత


హైదరాబాద్,జూలై 11 : ప్రముఖ సింగర్ ఎస్. జానకి శనివారం కన్నుమూశారు. మైసురులోని తన నివాసంలో ఆమెకు కార్డియక్ అరెస్ట్ జరగడంతో ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస

మిగతా2లో...



## భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

**ఈ ప్రయాణం ముస్ముందు మరింత విజయవంతమవుతుంది**
**ప్రవాస భారతీయులు కృషి ఇందుకు ప్రధాన కారణం**
**న్యూజిలాండ్ పర్యటనలో ప్రవాస భారతీయులతో మోడీ**



2లో

## బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

● హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ కారిడార్ ● దేశంలో 7 బుల్లెట్ ట్రైన్లకు మూడు తెలంగాణకే ● దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ ● ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తి ● వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర అంశంపై అశ్వినీ వైష్ణవ్




హైదరాబాద్,జూలై 11 : తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర' అనే అంశం నిర్వహించిన సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే.. మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యిందని అశ్వినీ

మిగతా2లో...

## కాలం తెచ్చిన కారుకు కాదు... కాంగ్రెస్ కరువు

**- గోదావరిలో నీళ్లు ఉన్నా ఉపయోగించుకోని దరిద్రం**
**- కావాలనే నీటిని వృధాగా వదులుతున్నారు**
**- మీడియా సమావేశంలో మరోమారు కెటిఆర్ విమర్శలు**



హైదరాబాద్,జూలై 11 : ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 2022 వరదల ఫోటోలు చూపి కన్నెపల్లి మునిగిందని అడ్డమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒకవైపు నీళు లేక రైతులు ఏడుస్తుంటే.. రేవంత్ రెడ్డి ఏమో మా మీద కోపంతో నీళ్లు ఉన్నా కూడా ఇవ్వడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఎక్కడా నీళ్లు లేకపోయినా కన్నెపల్లిలో మాత్రం నీళ్లు ఉన్నాయని.. మేడిగడ్డను ముట్టకుండా కన్నెపల్లి నుండి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్ మానేరు అన్ని జలాశయాలు నింపొచ్చునని కేటీఆర్ వివరించారు.రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసి అయినా సోయి తెచ్చుకో రేవంత్ రెడ్డి అని కేటీఆర్ హితవు పలికారు. మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు అని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసింది. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీళ్లు ప్రవహిస్తున్నాయి, కానీ 94 మీటర్లకే పంపులు

మిగతా2లో...




## సిఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

**విమాన సర్వీసులను పెంచాలని కోరిన సిఎం**

హైదరాబాద్,జూలై 11 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమిరైట్స్ వైమానిక సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్థన్ శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎంతో చర్చించారు. ఎమిరైట్స్ వైమానిక సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సీఎంను మర్యాదపూర్వకంగా ఎమిరైట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కలిశారు. హైదరాబాద్‌లో ఎమిరైట్స్ఎ-38 సర్వీసులను ప్రారంభించేందుకు ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుముఖత వ్యక్తం చేశారు. ఎమిరైట్స్ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో మరో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో అక్కడ కూడా ఎమిరైట్స్ ఆపరేషన్స్

మిగతా2లో...

## కావాలనే కన్నెపల్లి పంపులు తెరవడం లేదు

**- మరోమారు ప్రభుత్వంపై హరీష్ రావు ఆరోపణలు**



హైదరాబాద్,జూలై 11 : ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నది కాలం తెచ్చిన కరువు కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుటిల బుద్ధితో తెచ్చిన కరువు అని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. గోదావరి నదిలో కావలసినన్ని నీళ్లు ఉన్నప్పటికీ, కేసీఆర్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఈర్ష్యతో కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను ప్రభుత్వం కావాలనే ఆన్ చేయడం లేదని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం

మిగతా2లో...

# వియత్నాంలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారిగా తీవ్రమైన అలలకు బోల్తా పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 19 మంది తెలుగు పర్యాటకులు జలసమాధి అయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సహాయ బృందాలు రక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక అధికారులతో కలిసి నేవీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 11: 30 గంటలకు బోటు ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. ఓ మొబైల్ కంపెనీ తరపున డీలర్స్ టూరిస్ట్‌లుగా వెళ్లారు. ఏపీ నుంచి 30, తెలంగాణ నుంచి 45 మంది వెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ కూడా లైఫ్ జాకెట్లు వేసుకోలేదని తెలుస్తోంది. ఇక మృతుల వివరాల కోసం అధికారులు హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబాలు కంట్రోల్ రూమ్‌లను సంప్రదించవచ్చని, ఎలాంటి సహాయానికైనా, సందేహాలకైనా తాము అందుబాటులో ఉన్నామని భారత మిషన్ తెలిపింది. మొత్తం బోటులో 75 మంది భారతీయులు ఉండగా.. ఎక్కువగా తెలుగు రాష్ట్రాలకు చెందినవారు, తమిళనాడు వాసులు చనిపోయినట్లుగా తెలుస్తోంది. అయితే వారి పూర్తి వివరాలు, స్వస్థలాలు, కుటుంబ సభ్యుల సమాచారం సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. భారత రాయబార కార్యాలయం కూడా వియత్నాం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. బోటు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులా, సాంకేతిక లోపమా, లేక మరే ఇతర కారణమా అన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి. ఈ విషాద ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తెలుగు రాష్ట్రాల్లోని బంధువులు, స్నేహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం స్థానిక అధికారులు ఘటనా స్థలంలో ముమ్మరంగా గాలింపు, సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు, బోటులో మొత్తం ఎంతమంది పర్యాటకులు ఉన్నారు.. వారి ప్రస్తుత పరిస్థితి ఏమిటన్నది ఇంకా పూర్తిగా తెలియరాలేదు. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో స్పందిస్తూ.. 'ఓ విషాదకరమైన ఘటనలో, కొన్ని గంటల క్రితం వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీపం సమీపంలో పలువురు భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు బోల్తాపడింది. స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నాం' అని పేర్కొంది. ప్రమాదానికి గురైన పర్యాటకుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు, అవసరమైన సహాయం చేయడానికి భారత ప్రభుత్వం వియత్నాంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటుచేసింది. ప్రమాద సమయంలో బోటులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సుమారు 18 మంది మరణించినట్లు సమాచారం. కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కిషోర్ కుటుంబం కూడా ఈ విహారయాత్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కిషోర్ భార్య మరణించగా, అపస్మారక స్థితిలోకి వెళ్లిన కిషోర్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. స్థానిక అధికారుల సహాయక చర్యలు పూర్తిగా ముగిసిన అనంతరం ఈ వివరాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కడప జిల్లాకు చెందిన డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్, మచిలీపట్నంకు చెందిన జయశ్రీ మరణించారు. కడపకు చెందిన మరో డిస్ట్రిబ్యూటర్ నయీం ఒడ్డున ఉండటంతో ప్రాణాలు దక్కించుకున్నారు. ట్రిప్‌లో భాగంగా వీరు మూడు పడవల్లో సముద్రంలో విహార యాత్రకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో హాన్ మే రుట్ నుంచి అన్‌థోయ్ పోర్టుకు ఒక స్పీడ్ బోట్ బయల్దేరింది. అందులో 32 మంది భారతీయులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఈ పడవ తీరానికి 400 మీటర్ల దూరంలో ఉండగా.. సముద్రంలో ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో ప్రయాణికులు నీటిలో మునిగి పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన సమీపంలోని ఇతర పర్యాటక బోట్ల నిర్వాహకులు.. అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, బోటు పూర్తిగా తలకిందులు కావడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. అటు అలల ఉద్ధృతి కూడా తీవ్రంగా ఉండటంతో టూరిస్టులను కాపాడటం కష్టంగా మారింది. వీరిలో కొందరిని రెస్క్యూ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారు. మరికొందరు గల్లంతవ్వగా వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు

**హైదరాబాద్,జూలై 11 :** కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఎంపీ ఈటల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. శనివారం మీడి యాతో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ నేతలు, ఎంపి ఈటెల చేస్తున్న ప్రకటనలు దారుణమని అన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా మీడి యా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్‌డిఎస్‌ఎ ఇచ్చిన నివేదిక, ఆదేశాల మేరకు తాము నడుచుకుంటు న్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో పలుకుబడి ఉన్న బిజెపి ఎంపిగా ఈటెల రాజేందర్ జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి, ఎన్‌డిఎస్‌ఎ ఆధ్వర్యంలో కాళేశ్వరం నీటిని ఎత్తి పోస్తే తమకు అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఎన్‌డిఎస్‌ను కలసి నీటిని ఎత్తి పోసేందుకు అనుమతి తెస్తే అందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండబోదన్నారు. ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాల మేరకు మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచామని అన్నారు. మేడిగడ్డ గేట్లు మూస్తేనే కన్నెపల్లి వద్ద పంపులు నడపడానికి వీలుంటుంద న్నారు. అలా కాకుండా పారుతున్న నీటని ఎత్తిపోయడం సాధ్యం కాదన్నారు. ఇకపోతే పట్టిసీమ కోసం నీటిని వదులుతున్నామని చేస్తున్న ఆరోపణలపైనా సిఎం మండిపడ్డారు. పోలవరం పూర్తి చేసుకునే వరకు పట్టిసీమను కట్టుకు న్న విషయం ఆనాటి మంత్రి హరీష్ రావుకు తెలియదా అన్నారు. కావాలనే బురదజల్లే ప్రయత్నాలు చేయడంపై మండిపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నీటిని ఎత్తి ప ఓయడం కుదరదని సిఎం తేల్చారు. ఒకవేళ గేట్లు మూస్తే భద్రాచలం వరకు ముంపు తప్ప దని ఎన్‌డిఎస్‌ఎ తెలిపిందని అన్నారు. కేసీఆర్ హయా ంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభిం చాక, కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు. లోపాలు సవరించాలని అప్పట్లోనే ఇంజినీర్లు సూచించారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14వ తేదీన వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ప్రస్తావించారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ కమిటీ ఏర్పాటు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందని అన్నారు. లోపాలు సవరిం చాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ సమస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై పదేపదే అబద్దాలు ప్రచారం చేస్తున్నారని సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పోక్సో కేసు పెట్టారని ఆరుగురి దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

అనే వ్యక్తి కక్షతో రగిలిపోతూ ఏకంగా ఆరుగురిని అతి కిరాతకంగా హత్య చేశాడు. ఒకేసారి ఆరుగురు వ్యక్తులు నెత్తుటి మడుగులో శవాలుగా మారిన ఈ ఉదంతం స్థానికంగా తీవ్ర సంచలనం రేకెత్తించింది.పోలీసుల కథనం ప్రకారం.. గతంలో ఒక బాలికను వేధించాడనే ఆరోపణలపై బాధితురాలు, ఆమె తల్లి మే 16న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రాజ్‌కుమార్‌పై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఇటీవల బెయిల్‌పై జైలు నుండి బయటకు వచ్చిన రాజ్‌కుమార్.. తనపై కేసు పెట్టారన్న కక్షను పెంచుకున్నాడు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున నిద్రపోతున్న బాధితులపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి ఊచకోత కోశాడు.ఈ దాడిలో ఫిర్యాదు చేసిన బాధిత బాలిక, ఆమె తల్లి, నానమ్మ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అంతటితో ఆగని నిందితుడు.. తన భార్య సరిత, మూడేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడిని కూడా అత్యంత అమానుషంగా కడతేర్చాడు. ఆరుగురిని చంపిన అనంతరం రాజ్‌కుమార్ స్వయంగా ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పాడు. కొడుకు చేసిన ఘాతుకాన్ని విని నిర్ఘాంతపోయిన తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అయితే, భార్యాపిల్లలను ఎందుకు హత్య చేశాడనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.ఘటనా స్థలానికి చేరుకున్న సీపీ తరుణ్ జోషి, డీసీపీ యోగేష్ గౌతమ్ వివరాలు సేకరించారు. బాధిత బాలిక, బాలిక తల్లి, నానమ్మ, నిందితుడి భార్య సరిత, మూడేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడు హత్యకు గురైనట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కావాలనే కన్నెపల్లి పంపులు తెరవడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తిమ్మాయ్ పల్లి గ్రామంలో జరిగిన పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట జిల్లా పెద్దమ్మ తల్లి రేవంత్ రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ఎంతటి కరవు వచ్చినా రైతాంగానికి నీరందించేలా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, మోటార్లు ఆన్ చేస్తే రంగనాయక సాగర్ నిండి, సిద్దిపేట నియోజకవర్గంలోని దాదాపు 70 నుంచి 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. కాళేశ్వరంతో ఒక్క ఎకరం కూడా పండలేదని వెల్లడించిన ముఖ్యమంత్రి తిమ్మాయిపల్లి గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడితే అర్ధమవుతుందని అన్నారు. తిమ్మాయిపల్లిలో తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో ఎదురుచూసే పరిస్థితి ఉండేదని, కాళేశ్వరం జలాల రాకతో ఈ ప్రాంతం బంగారు పంటలతో కళకళలాడుతోందని సంతోషం వ్యక్తం చేశారు.ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు నర్మెట ఫ్యాక్టరీ ద్వారా అద్భుతమైన ఆదాయం లభిస్తోందని తెలిపారు.

# జానకమ్మ మరణం 'పాట'కు తీరని లోటు.. ఆమె గాత్రం అజరామరం..!



**హైదరాబాద్,జూలై 11 :** సంగీత దర్శకురాలు, అభిమానులంతా 'జానకమ్మ' అని ప్రేమతో పిలుచుకునే, సినీ నేపథ్య గాయని ఎస్.జానకి (శిష్ట్ల శ్రీరామమూర్తి జానకి) మరణం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ సంతాపం ప్రకటించారు. గాన కోకిలగా ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియుల హృదయాలను గెలుచుకున్న జానకమ్మ గాత్రం అజరామరమని కేసీఆర్ అన్నారు.చిన్ననాటి నుండే సంగీతం, గానం పట్ల మక్కువతో సినీ నేపథ్యగాయనిగా తన ప్రస్థానాన్ని సాగించిన జానకమ్మ, 60 యేండ్ల సంగీత జీవితంలో దాదాపు 50 వేల పాటలు పాడి, భారత సంగీతవనంలో పాటల కుసుమాలను పూయించిన మహోన్నత గాయని అని కేసీఆర్ కొనియాడారు. సినీ నేపథ్యగాయనిగా, సంగీత దర్శకురాలిగా.. తెలుగు, తమిళ ,కన్నడ, మళయాళీ.. తదితర భారతీయ భాషల్లో పాటలు పాడుతూ సినీ సంగీత జగత్తుకు చేసిన కృషి దేశ సాంస్కృతిక రంగంలో జానకి సువర్ణాధ్యాయాన్ని లిఖించిందని కేసీఆర్ అన్నారు.

# ప్రముఖ సింగర్ జానకి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

విడిచారు. అనారోగ్యం, వయోభారం కూడా ఆమె మృతికి కారణంగా తెలుస్తోంది. అన్ని భాషలలో కలిపి జానకి 48 వేలకు పైగా పాటలు పాడారు.
"నైటింగేల్ ఆఫ్ సౌత్ ఇండియా" అని ఆమెను పిలుస్తారు.

# భారత్–న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

**ఆక్లాండ్,జూలై 11 :** భారత్–న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభించేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కారణమన్నారు. న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగింది. శనివారం ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యా యని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ దేశంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసిన మోదీ.. రాజకీయాల్లోకి రాకముందే న్యూజిలాండ్‌ను సందర్శించే అవకాశం వచ్చిందని చెప్పారు. నాడు ఓ న్యూజిలాండ్ వాసి తనకు మఫ్లర్, టోపీ, గ్లౌజులు కానుకగా ఇచ్చిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆ మఫ్లర్‌ను ఇప్పటికీ జాగ్రత్తగా భద్రపరుచుకున్నానని, అందులో న్యూజిలాండ్ దేశీయుల ప్రేమనూ అంతే ఆప్యాయంగా కాపాడుకుంటున్నట్టు చెప్పుకొచ్చారు.

# బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామన్నారు. దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు.ఇవి అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుందని అన్నారు. 'వికసిత్ భారత్–2047' లక్ష్య సాధనలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని అశ్విని వైష్ణవ్ అన్నారు.

# కాలం తెచ్చిన కారుకు కాదు...కాంగ్రెస్ కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఆన్ చేయవచ్చు. మరో 100 రోజులు కన్నెపల్లి వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుంది. 100 రోజుల్లో రోజుకి 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల లిఫ్ట్ చేస్తే, గోదావరి బేసిన్లో ఉన్న అన్ని రిజర్వాయర్లు నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉందని ప్రభుత్వానికి రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. మా మీద కక్షతో రైతుల నోట్లో మట్టి కొట్టకు.. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేసే కుట్రలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా వాళ్లని ఆగం చేయకు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ కోరారు.గోదావరిలో కళ్ల ముందు లక్ష క్యూసెక్కుల నీళ్లు వరదలాగా కిందకి పోతుంటే అక్కడ ఎత్తిపోయడానికి నీళ్లు లేవు అన్నవాడు బుర్రతక్కువ వాడా..? లేదా రైతుల కోసం ఈ పని చేయమన్నోడు బుర్రతక్కువ వాడా..? అని కేటీఆర్ అన్నారు. కన్నెపల్లి వద్ద 93 మీటర్ల నుండే నీళు ఎత్తిపోసే అవకాశం ఉంటే.. రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్న రేవంత్ రెడ్డి బుర్రతక్కువ వాడివో కాదో చెప్పాలన్నారు. అలాగే మేడిగడ్డ వద్ద 97 మీటర్ల ఎత్తులో నీళ్లు పోతుంటే కళ్లు ఉండి చూడలేని నువ్వు బుర్రతక్కువ వాడివా.. లేదా వాస్తవాలు చూపించే మేము తెలివి లేనివాళ్లమో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం వల్ల మునిగే భద్రాచలాన్ని పట్టుకొని మేడిగడ్డ వల్ల మునిగి పోతుంది అంటున్న నీకు బుర్రలేదు.. అంటూ మండిపడ్డారు. రైతాంగం మొత్తం కన్నెపల్లి నుండి నీళ్లు ఇవ్వమంటే పట్టించుకోని వాడిని బుర్రతక్కువ వాడు అనాలా లుచ్చా అనాలా..? అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. గురువు కోసం నీళ్లు కిందకి వదులుతున్నావా..? అని రైతులు అడిగితే దానికి సమాధానం చెప్పే దమ్ములేని దద్దమ్మఅనాలా,దరిద్రుడు అనాలా, ఏమనాలో చెప్పాలని కేటీఆర్ అడిగారు.

# సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. చిప్ తయారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీయంగా సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

# సిఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగించాలని సీఎం సూచించారు. విమాన సర్వీసులకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్శిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్‌షిప్‌నకు ముందుకు రావాలని సీఎం కోరారు. ఈ విషయంపై ఎమిరైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించారు.

# తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ సర్వే




**హైదరాబాద్ :** ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ)కు సంబంధించి ఇప్పటికీ చాలా మందికి ఎన్యూమరేషన్ ఫారాలే అందలేదు. అందిన వారిలో చాలా మందికి ఆ పత్రాలు ఎలా నింపాలనేది తెలియట్లేదు. కొంత మందైతే 2002 నాటి, ప్రస్తుత ఓటర్ల జాబితాలను ఎక్కడి నుంచి, ఏ విధంగా పొందాలో అర్థంకాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఓటర్లు తమ వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పేపర్లను బీఎల్‌వో (బూత్ లెవల్ అధికారులకు) లకు సమర్పించేందుకు ఈ నెల 24వ తేదీ వరకే గడువుంది. ఈ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఓటర్లకు పలు సందేహాలున్నాయి. వాటికి సమాధానాలివే. 1. ఇప్పటికీ నాకు ఎన్యూమరే షన్ ఫామ్ అందలేదు. ఎవర్ని, ఎలా సంప్రదిం చాలిగత ఎన్నికల్లో మీరు ఏ పోలింగ్ సెంటర్లో ఓటేశారో ఆ బూత్ స్థాయి అధికారిని (బీఎల్‌వో) సంప్రదించండి. మీ ఫొటో ఓటరు గుర్తింపు కార్డు (ఓటర్ ఐడీ) నంబర్ ఉన్నా, దాంతో అనుసంధానమైన మొబైల్ నంబర్ ఉన్నా వెబ్‌సైట్ లేదా ఈసీఐ నెట్ యాప్‌ను సందర్శించి ఆ వివరాలు నమోదు చేస్తే మీ ఓటు వివరాలతో పాటు బీఎల్‌వో పేరు, మొబైల్ నంబర్ కనిపిస్తాయి. ఆ నంబర్‌లో సంప్రదించి ఎన్యూమరేషన్ పేపర్?ను పొందొచ్చు. ను సందర్శించి ఇంటి పేరుతో సహా మీ పేరు, మీ తండ్రి పేరు, వయసు, లింగం, జిల్లా, నియోజకవర్గం వంటివి ఎంటర్ చేస్తే మీ ఓటు వివరాలతో పాటు బీఎల్‌వో పేరు, ఫోన్ నంబర్ లభ్యమవుతాయి. మీ పేరు ఆధార్ కార్డులో, ఓటరు జాబితాలోనూ ఒకే విధంగా ఉండి, మీ మొబైల్ నంబర్ ఆధార్‌తో, ఎపిక్ నంబర్‌తోనూ లింక్ అయి ఉంటే పైవెబ్‌సైట్‌లోకి వెళ్లి ఆన్‌లైన్‌లోనూ ఎన్యూమరేషన్ పేపర్‌ను సమర్పించొచ్చు. 5 నిమిషాల్లో ఈ ప్రాసెస్ పూర్తవుతుంది. 2. ఎన్యుమరేషన్ ఫారంలో ఏయే వివరాలు నమోదు చేయాలి? ఎలా నింపాలి? ఎన్యూమరేషన్ ఫారం పైభాగంలో మీ పేరు, ఓటరు ఫొటో ఐడీ కార్డు నంబర్, అడ్రస్, పోలింగ్ సెంటర్ వివరాలు, నియోజకవర్గం, మీ ఫొటో ముందే ముద్రించి ఉంటాయి. 2002 నాటి ఓటర్ లిస్ట్?లో మీ పేరు ఉన్నట్లయితే ఆ వివరాలను ఎంటర్ చేయాలి. అప్పటి జాబితాలో మీ పేరు లేకపోయినట్లయితే మీ తల్లిదండ్రులు లేదా భార్య/ భర్త లేదా ఇతరత్రా కుటుంబీకులు, సంబంధీకుల పేర్లు ఎవరివి ఉంటే వారి వివరాలు ఎంటర్ చేయాలి. మీ డేట్ ఆఫ్ బర్త్, ఆధార్, సెల్?ఫోన్ నంబర్, తండ్రి/ సంరక్షకుడి పేరు, తల్లి పేరు, భార్య/ భర్త పేరు, వారి ఎపిక్ నంబర్ (అందుబాటులో ఉంటే) వివరాలన్నీ నింపి, కొత్త కలర్ ఫొటోలను అతికించి బూత్? లెవల్ అధికారికి ఇవ్వాలి. రెండు పత్రాల్లో ఒకదానిపై బీఎల్‌వో సంతకం చేసి, దాన్నే రసీదుగా ఓటరుకు ఇస్తారు. దీన్ని తప్పనిసరిగా మీ వద్ద భద్రపరుచుకోవాలి. 3. వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పేపర్లను బీఎల్‌వోలకు ఎప్పటిలోగా సమర్పించాలి? గడువులోగా సమర్పించకపోతే నష్టం ఏంటి? వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పేపర్లను ఈ నెల 24వ తేదీలోగా బీఎల్‌వోలకు సమర్పించాలి. లేకపోతే ఓటు హక్కును కోల్పోతారు. తరువాత ఈసీ విడుదల చేసే ముసాయిదా జాబితాలో మీ పేరు ఉండదు. ఆ తర్వాత మళ్లీ ఓటు హక్కును పొందాలంటే కొత్తగా ఫారం-6లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దాంతో పాటు మీ అర్హత నిరూపించుకునే విధంగా ఎన్నికల సంఘం(ఈసీ) నిర్దేశించిన 11 రకాల పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలి.

# తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోంది



**హైదరాబాద్, జూలై 11:** దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. బుల్లెట్ ట్రైన్స్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుంది. నరేంద్ర మోదీ.. బడ్జెట్‌లో తెలంగాణకి నిధులు పెంచారు. యూపీఏ ప్రభుత్వం 800 కోట్ల రూపాయలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తే.. మేము తెలంగాణకు 5000 కోట్ల రూపాయలు ఇచ్చాము' అని అన్నారు. 322222222223

# ప్రపంచ జనాభా దినోత్సవం




**హైదరాబాద్:** ప్రపంచ జనాభా దినోత్సవం ( ఏటా జూలై 11న నిర్వహిస్తారు. జనాభా పెరుగుదల, తగ్గుదల వల్ల కలిగే లాభనష్టాలను అవగాహన పరిచేందుకు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1987, జూలై 11 నాటికి ప్రపంచ జనాభా 500 కోట్ల (5 బిలియన్లు)కు చేరుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జనాభా పెరుగుదల మానవజాతి మనుగడపై చూపే ప్రభావాల గురించి అవగాహన కల్పించేందుకు 1989లో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ) ఈ దినోత్సవాన్ని ప్రతిపాదించింది. 1990 నుంచి ఏటా జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రజలకు.. చిన్న కుటుంబాలు, సుస్థిర అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించడం, కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం , మానవ హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించడం. యూఎన్‌డీపీ ప్రతి ప్రపంచ జనాభా దినోత్సవానికి ఒక థీమ్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ ఏడాది థీమ్ 'రియలైజ్ ది హోప్స్ అండ్ అస్పిరేషన్స్ ఆఫ్ యంగ్ పీపుల్- టుడే అండ్ ఫర్ ది ఫ్యూచర్'. ప్రస్తుతం ప్రపంచ జనాభా 830 కోట్లకు చేరుకుంది. యూఎన్ పాపులేషన్ అవార్డు-2026 వ్యక్తిగత విభాగంలో సెనెగల్‌కు చెందిన ప్రొఫెసర్ సెరిగ్నే మాగ్యే గుయేకు, సంస్థాగత విభాగంలో బురుండికి చెందిన ఫౌండేషన్ బాన్ యాక్షన్ ఉముగిరనేజాకు లభించింది. ఈ అవార్డును ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1981లో

# షాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద హైటెన్షన్- నిందితుడిని అప్పగించాలని స్థానికుల డిమాండ్



**రంగారెడ్డి జిల్లా :** ఆరుగురు అమాయకుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్న నిందితుడు రాజ్‌కుమార్‌ను వెం టనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని మృ తుల బంధువులు, స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు షాబాద్ పోలీస్ స్టేషన ఎదుట రహదారిపై బైఠాయించారు. దీంతో రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాల న్నారు. పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్యతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. పోలీసుల వైఖరిని ఖండిస్తూ స్థానికులు నినాదాలు చేశారు. రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్టు చేయకపోతే మరొకరి ప్రాణాలు తీసే అవకాశం ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి షాబాద్ పీఎస్? వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు ఉంటా యని హెచ్చరించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు."షాబాద్‌లో జరిగిన ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్?గా తీసుకుంది. ఈ విషయం తెలిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరం. కేసు నమోదైన తర్వాత అధికారులు పట్టించుకోలేదని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎస్ఐని సస్పెండ్ చేయడం జరిగింది. బాధ్యులైన వారికి చట్ట పరంగా శిక్షిస్తాం"- సి.నారాయణ రెడ్డి, లనిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఆరు గురి హత్యల ఘటనపై స్పందించిన మంత్రి సీత క్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క ఫ్యూ చర్ సిటీ సీపీ తరుణ్ జోషితో ఫోన్‌లో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ౨ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సీతక్క తెలిపారు.

# పార్టీ మార్పుల గురించి రేవంత్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ఏడు సీట్లు కూడా రావని, ప్రజ లు ఆ పార్టీని బొంద పెట్టడం ఖాయమని బీఆ ర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలి పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వేలో కూడా స్పష్టంగా బీఆర్ఎస్‌కు 78 సీట్లు వస్తా యని స్పష్టంగా తేలిందన్నారు. బీఆర్ఎస్?ను మొలకెత్తనివ్వబో న్న రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని లేదా అసెంబ్లీ రద్దు చేసి మొత్తం ఎన్నికలకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. కనీసం ఫిరా యించిన పది మంది ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించి ఉపఎన్ని కలకు సిద్ధం కావాలని కేటీఆర్ అన్నారు. తక్కువ మాట్లాడితే మంచిది : కేసీఆర్ తయారు చేసిన సైనికుడు, ఆయనకు రక్షణ కవచంగా ఉన్న నాయకుడు హరీశ్ రావ ౢపై పుకార్లు కొత్త కాదని వ్యాఖ్యానించారు. హరీశ్ రావు చాలా సార్లు స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. శీలపరీక్ష పెట్టాల్సింది హరీశ్ రావుకు కాదని, రేవంత్ రెడ్డికి అని కేటీఆర్ అన్నారు. ఢిల్లీ వెళ్లి ఉదయం కాంగ్రెస్, రాత్రికి బీజేపీ కాళ్లు పట్టుకునే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు, హరీశ్ రావు గురించి మాట్లాడడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. పార్టీ మారే విషయమై రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మేలని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద యథాతథ స్థితి కొనసాగిస్తూనే కన్నేపల్లి వద్ద నీటిని ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజనీర్ల సంఘం కూడా స్పష్టంగా చెప్పినప్ప టికీ రేవంత్ రెడ్డికి భేషజాలు అడ్డు వస్తున్నాయని ఆక్షేపించారు. భయ భ్రాంతులకు గురి చేసే ప్రయత్నం : నీటిని ఎత్తిపోసేది లేదని సీఎం, మంత్రి ఉత్తమ్ తెలివితక్కువ మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అన్నారం, సుందిళ్లలో గ్రౌటింగ్ అయిపోయిందని ఇంజినీర్లు చెప్తున్నారని కేటీఆర్ తెలిపారు. నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, గోదావరి బేసిన్?లోని జలాశయాలు అన్నీ నింపవచ్చని పేర్కొన్నారు. 2022 లో 247 టీఎంసీల వరద తట్టుకొని మేడిగడ్డ ఆనకట్ట మేటిగడ్డ అని నిరూపించిందని, భద్రాచలం మునిగిపోతుందని సీఎం భయ భ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం ట్యూషన్ చెప్పించుకోవాలి : కన్నేపల్లిలో పంపులు పూర్తి సిద్ధంగా ఉన్నా, ముఖ్యమంత్రి మాత్రం దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇంజినీర్లతో సీఎం కనీసం ఒక్క సారైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. సీఎం చెప్పినట్లు నీరు లేకపోతే దిగువన ఏపీ పట్టిసీమ నుంచి ఎలా ఎత్తిపోస్తోందని కేటీఆర్ ప్రశ్నించారు.


# ఐదు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్




**శ్రీరాంపూర్(మంచిర్యాల):** ఏడు విభాగాల్లో 50 అం శాల్లో అత్యుత్తమంగా నిలవడంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సింగరేణికి చెందిన ఐదు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ లభించింది. ఇందులో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన రెండు గనులున్నాయి. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ అయిన కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ద్వారా ఏటా పోటీలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా 382 గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ కోసం దరఖాస్తు చేసుకోగా, బొగ్గు గనుల్లో పనివిధానం, కార్మిక సంక్షేమం, పర్యావరణ రక్షణ చర్యలు, సమీప గ్రామాల అభివృద్ధి వంటి అంశాలను ఏడు విభాగాలుగా ఏర్పాటు చేసి 50 అంశాలను పరిశీలించారు. అన్నింటిలోనూ మేటిగా కనిపించడంతో 5 స్టార్ రేటింగ్‌ను ప్రకటించారు. అలాగే సింగరేణికే చెందిన మరో 17 గనులు 4 స్టార్ రేటింగ్ సాధించినట్లు అధికారులు పేర్కొన్నారు. సింగరేణి గనులు 5 రేటింగ్ స్టార్ రేటింగ్ సాధించడంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మెరుగైన పనితీరుతో ప్రతిభ చూపాలని ఆదేశించారు.




# నిమ్స్‌లో మెడికల్ షాప్‌ల 'ఔషధాల' దందా!




**హైదరాబాద్ :** నిమ్స్(నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో జరుగుతున్న మందుల షాపుల దం దాపై చర్యలకు రంగం సిద్ధమైంది. ఓ షాపు నిర్వాహకుడు ఏకంగా బౌన్సర్లను పెట్టి మరీ పేషెంట్లకు మందులు అంటగడుతున్న వైనాన్ని ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నట్లు గా తెలుస్తోంది. షాప్ ముందు భాగంలో షెడ్‌లా వేసి ఆక్రమించి దందా కొనసాగించడంపై పేషెంట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేక ాకుండా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా స్పెషాలిటీ బ్లాక్‌లో ఓ పెద్ద గనిని గోదాం కింద మార్చి మెడిసిన్ నిల్వ చేయడం కూడా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. ఓ ప్రభుత్వ ఆస్పత్రిని తమ అడ్డాగా మార్చుకొని రూ.కోట్ల దందా చేస్తున్న వైనంపై సంబంధిత అధికారులే విస్తుపోతున్నారు. నిమ్స్ ఆస్పత్రిలోని కొందరు అధికారుల అండదండలతోనే యథేచ్ఛగా ఈ దందా కొనసాగిస్తున్నట్లుగా ఉన్నతాధికారులు గుర్తించారు. లోపాయికారీ ఒప్పందాలతో : సాధారణంగా సినిమా నటులు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తుల వెంట బౌన్సర్లు ఉంటారు. వారు బయటకు వెళ్లే సందర్భాల్లో రక్షణగా నిలుస్తుంటారు. కానీ నిమ్స్ హాస్పిటల్‌లో ఏకంగా బౌన్సర్లును పెట్టి మరీ పేషెంట్లతో మెడిసిన్ కొనిపిస్తున్నారు. ముందు నవ్వుతూ చెప్పి వినకపోతే బలవంత ంగా తమ మెడికల్‌షాపు వద్దకు తీసుకువెళ్తున్నట్లు పేషెంట్లు చెబుతున్నారు. గతంలో ఓ యువతిని ఇలానే బౌన్సర్లు ఇబ్బందులకు గురిచే యడంతో ఆమె గొడవకు దిగి ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ంది. ఈ విషయం బయటకు పొక్కనీయకుండా అధికారులు కప్పిపుచ్చారు. కానీ ఈ దందా అలాగే కొనసాగుతుండటంతో కొత్త బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్ డా. రాహుల్‌దేవ్‌రాజ్ దృష్టికి వచ్చింది. ప్రాథమిక విచారణలో వాస్తవా లు బయటపడుతుండటంతో వెంటనే బాధ్యుల పై చర్యలకు ఆదేశించినట్లు సమాచారం. బౌన్సర్లను తొలగించడంతో పాటు ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లుగా సమాచారం. కొంతమంది వైద్యులతో మందుల షాపు నిర్వాహకులకు లోపాయికారీ ఒప్పం దాలు ఉండటంతో వారి ఆగడాలకు అంతే లేకుండా పోతోంది. ఆ అధికారులు ఎవరు : సదరు మందుల షాపు నిర్వాహకులు ఏకంగా నిమ్స్‌ను తమ వ్యాపారానికి అడ్డాగా మార్చుకున్న వైనం విస్తుగొలుపుతోంది. నిమ్స్ హాస్పిటల్‌లో అధికారుల హస్తం లేకుండా ఇంతవిచ్చలవిడితనం సాధ్యం కాదని ఓ అంచనాకు వచ్చారు. కొసదరు మందుల షాపు నిర్వాహకులు ఏకంగా న్నేళ్లుగా అక్రమంగా మెడిసిన్ను ఆస్పత్రిలోనే నిల్వ చేస్తున్నారు. దీనిపై నిమ్స్‌కు ఎలాంటి రెంట్? కూడా చెల్లించడం లేదు. దీనివెనుక ఎవరి హస్తం ఉందనే విషయంపై అధికారులు ఆరా తీస్తున్నారు.

## ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ ముమ్మరం




**ఖానాపూర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఖానాపూర్ మండలంలోని దిలావర్‌పూర్ గ్రామపంచాయతీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ నమోదు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. గ్రామానికి చెందిన బీఎల్‌వో పంబాల లక్ష్మి ఆధ్వర్యంలో, బీజేపీ బీఎల్‌ఏ వాల్గోట్ సాయికిరణ్ సహకారంతో ఓటర్లకు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించి దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల మల్లేష్, ఉపసర్పంచ్ ఓరగంటి రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి సూర్య ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రామమందిరం విరాళాల చోరీపై మౌనదీక్ష



**ఇల్లంతకుంట, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అయోధ్య రామమందిరం విరాళాల చోరీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు శనివారం ఇల్లంతకుంట మండలం రామోజీపేటలో మౌనదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సంఘీభావం ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ రాముడి పేరుతో భక్తుల నుంచి వసూలు చేసిన విరాళాలు దుర్వినియోగం కావడం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, కేంద్రం వెంటనే స్పందించి లెక్కలను బహిర్గతం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాముడు సత్యానికి ప్రతీక అని, ఆయన పేరుతో అక్రమాలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఈ దీక్ష ద్వారా కేంద్రానికి కను విప్పు కలిగించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు పూట్కూరి వెంకటరమణారెడ్డి, గడ్డం నర్సయ్య, అలువాల కోటి, పసుల వెంకటి, సర్పంచులు, చైర్మన్లు, గ్రామశాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక




**కరీంనగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కరీంనగర్ నగర 14వ మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మ్యాకల రమ అధ్యక్షుడిగా, కాల్వ శ్రీనివాస్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా, సంపత్ నాయక్, హేమంత్, జువ్వాజి తిరుపతి ఉపాధ్యక్షులుగా, శ్రావణ్, బీర్ల స్వాతి సహాయ కార్యదర్శులుగా, పినమల్ల విజయభాస్కర్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. అదనంగా 15 మంది కార్యవర్గ సభ్యులు, 21 మంది కౌన్సిల్ సభ్యులు ఎన్నుకోబడ్డారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ, నగరంలో ఏఐవైఎఫ్ బలోపేతం చేసి వాడవాడల కమిటీలు ఏర్పాటు చేయాలని, యువజన హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం కుంభకోణంపై తెలంగాణ రక్షణ సేన ఆందోళన



**కరీంనగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సీఎంఆర్ బియ్యం కాజేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తోందని తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ తీవ్రంగా విమర్శించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మిల్లర్లకు వందల కోట్ల బకాయిలు ఉన్నప్పటికీ ప్రభుత్వం వారిని వదిలిపెట్టి కేవలం ఒకరిద్దరిపై మాత్రమే కేసులు పెడుతోందని ఆయన ఆరోపించారు. నిషేధిత జాబితాలో ఉన్న మిల్లర్లకు మళ్లీ ధాన్యం కేటాయించడం వెనుక ఉన్న కారణాలను ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌లో భారీ అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం పెద్దలు, అధికారులు, ప్రతిపక్ష నాయకుల అండదండలతోనే ఈ దోపిడీ కొనసాగుతోందని ఆయన అన్నారు. పీడీ యాక్ట్‌లు అందరికీ వర్తించాలిగాని, ఒక వర్గానికి మాత్రమే వర్తింపజేయడం కంటి తుడుపు చర్య అని విమర్శించారు. సివిల్ సప్లయ్ కార్యాలయం ముందు రైతులతో, ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సన్న బియ్యం పంపిణీ, దొడ్డు బియ్యం వేలం ప్రక్రియలో కూడా వందల కోట్ల కుంభకోణం జరిగిందని, దాని వివరాలను త్వరలో బయట పెడతామని గుంజ పడుగు హరిప్రసాద్ తెలిపారు.

## మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలలో భాగంగా బ్యాగుల పంపిణీ



**కరీంనగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు నగరంలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు భగత్‌నగర్ పోలీస్‌క్వార్టర్స్ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 60 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూస్, సాక్స్, బెల్టులు, టైలు, బ్యాడ్జీలు, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. తరువాత విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. బండి సంజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ రీ-సర్వేకు ప్రాధాన్యత మంత్రి పొంగులేటి శ్రీనివాస






**కరీంనగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఖమ్మం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ధరణి రద్దు చేసి రైతుల భూములకు భద్రత కల్పించేందుకు భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, కానీ ప్రజల అంచనాలకు ఇంకా చేరలేకపోయామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని, తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి సరిచేయాలని సూచించారు. ప్రతి జిల్లాలో తొలి విడతగా 70 గ్రామాల్లో రీ-సర్వే చేపట్టాలని, మార్చి 2027 నాటికి మూడు విడతల్లో పూర్తి చేయడమే లక్ష్యమని తెలిపారు. లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లింపులు అందజేస్తామని, విధుల్లో చేరని వారి లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలని, రెండవ విడతలో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థుల యూనిఫాంలను జూలై 30లోపు అందించాలని, ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా చూడాలని సూచించారు. కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న 26 వేల సాదా బైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్, సెర్ప్ సీఈవో దివ్య, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, హుజురాబాద్ ఆర్డీవోలు షర్మిల, జలజ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ-సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలి

**సిద్దిపేట, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలో భూముల రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో పకడ్బందీగా పూర్తి చేయాలని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మార్చి 2027 నాటికి మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే పూర్తి చేయాలని, తొలి విడతగా 70 గ్రామాల్లో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. విధులకు హాజరుకాని సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని, అలాగే పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీని ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.




## అంబేద్కర్ భవన్లో బి.ఎల్.ఏ సమావేశం



**అమ్రాబాద్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్‌లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో బూత్ స్థాయి ప్రతినిధుల (బి.ఎల్.ఏ) సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా బి.ఎల్.ఏ సమన్వయకర్త సిద్దేశ్వర్, ఆర్డీఓ, ఎం.ఆర్.ఓలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ, కొత్త పేర్ల చేర్పు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి పనులను బి.ఎల్.ఏలు సమర్థవంతంగా చేయాలని సూచించారు. బి.ఎల్.ఏలు, బి.ఎల్.ఓలతో కలిసి ఇంటింటి తనిఖీ పూర్తి చేయాలని, అనుమానాస్పద ఓట్లను గుర్తించి సరిచేయాలని ఆదేశించారు. సైబర్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఓటరు జాబితా అప్‌డేట్ పేరుతో ఫోన్ చేసి రహస్య సంఖ్యలు, బ్యాంకు వివరాలు అడిగే కాల్స్ నమ్మవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే 1930 సైబర్ సహాయ కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ పర్యవేక్షణ



**ఎలిగేడు, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని డిప్యూటీ తహసీల్దార్ రాజేంద్రప్రసాద్ శనివారం పరిశీలించారు. బీఎల్వోలు ఓటర్ జాబితాను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. కొత్త ఓటర్లను చేర్చేందుకు ఫారం 6, అర్హతలేని ఓటర్ల తొలగింపుకు ఫారం 7 వినియోగించాలని వివరించారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్, ఉప సర్పంచ్ బొడిగే శివకృష్ణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఏ. అశోక్, జిపిఓ ఎండి షఫీ, బీఎల్వో ఓదేశ్వరి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వేగంగా కొనసాగుతున్న 'సర్'



**ఇబ్రహింపట్నం, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యాచారం మండల పరిధిలోని నక్కర్త--మేడిపల్లి గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నారు. నిరుపేదలు, నిరక్షరాస్యులు అవగాహన లేక ఇబ్బందులు పడుతుండటంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సిబ్బందిని నియమించి సహకారం అందిస్తున్నారు. ఫారాలు అందకపోతే ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో సమర్పించే అవకాశం ఉందని ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీకాంత్, అంగన్వాడీ కార్యకర్తలు బొడ్డు రాజ్యలక్ష్మి, కళ్ళు విజయలక్ష్మి, అలంపల్లి మంజు, గ్రామ కారోబార్ బొడ్డుపల్లి రమేష్, మహిళా సంఘం సభ్యులు వీవో హైమావతి, రమాదేవి, కళ్ళు స్వప్న, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



హుస్నాబాద్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 18వ వార్డు బుడగ జంగాల కాలనీ నల్లరాళ్ల వీధిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. సమతా హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ సమత తన బృందంతో కలిసి సుమారు 80 మందికి పైగా కాలనీ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్న ఆమె సేవలు అభినందనీయమని స్థానికులు ప్రశం సించారు. పేదలకు ఆరోగ్య పరిరక్షణే లక్ష్యమని, ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రది ంచాలని డాక్టర్ సమత సూచించారు. ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ వాల సుప్రజ నవీన్‌రావు డాక్టర్ సమతను సన్మానించారు. కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు, నిర్మల హాస్పిటల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శాతవాహన క్రీడా మైదానంలో సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి భూమిపూజ



కరీంనగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): శాతవాహన విశ్వవిద్యాలయ క్రీడా రంగాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే దిశగా కీలక అడుగు పడింది. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అత్యాధునిక సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ పనులకు ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ ట్రాక్ ద్వారా విద్యార్థులు జాతీయ ప్రమాణాలపై ప్రాక్టీస్ చేసే అవకాశం లభిస్తుందని, గ్రామీణ-పట్టణ ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఉపకులపతి ఉమేశ్ కుమార్ తెలిపారు. క్రీడా మౌలిక వసతులను బలోపేతం చేసి ఆరోగ్యకరమైన యువతను దేశానికి అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులకు మెరుగైన శిక్షణా సౌకర్యాలు కల్పించడమే ఈ ప్రణాళిక ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, క్రీడా విభాగ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాతాశిశు ఆస్పత్రిపై బీఆర్ఎస్ మహిళా విభాగం నిరసన



పెద్దపల్లి, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): గ్రామీణ ప్రాంతాల్లో పేద మహిళల కాన్పు కష్టాలను పట్టించుకోకుండా మంథని మాతాశిశు ఆస్పత్రిలో 30 నెలలుగా వైద్యులను నియమించకపోవడం నిర్లక్ష్యమని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ విమర్శించారు. శనివారం ఆస్పత్రి ఎదుట బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ, పూర్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాతాశిశు ఆస్పత్రులను ఏర్పాటు చేసి పేద మహిళలకు సౌకర్యం కల్పించిందని, కానీ కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంథని ఎమ్మెల్యే వైద్యులను ఇతర ప్రాంతాలకు పంపించారని ఆరోపించారు. ఆస్పత్రిలో విలువైన పరికరాలు వినియోగం లేక బూజు పడుతున్నాయని, గర్భిణీలు చికిత్స కోసం వచ్చి డాక్టర్లు లేక వెనుదిరుగుతున్నారని ఆమె తెలిపారు. ఇప్పటికైనా వైద్యులను నియమించకపోతే మహిళలతో కలిసి నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా వైద్యాధికారితో మా ట్లాడి సమస్యను వివరించిన శైలజ, ఆలస్యం చేస్తే ఆందోళనలు తీవ్రతరం అవుతాయని స్పష్టం చేశారు.

## బ్లూబెల్స్ హైస్కూల్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు







కరీంనగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): హనుమాన్‌నగర్ బ్లూబెల్స్ హైస్కూల్‌లో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ జంగ సునీత మనోహార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సామాజిక విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రీ-ప్రైమరీ విద్యార్థులు రంగురంగుల వేషధారణలో పాటలు, నృత్యాలు, వినోద కార్యక్రమాలతో తల్లిదండ్రులను అలరించారు. చిన్నారుల ఉత్సాహభరిత ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు ఎస్ఐఆర్ కార్యక్రమాలు



బెల్లంపల్లి/సుల్తానాబాద్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తాండూర్‌లో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ సర్వేలో స్వయంగా పాల్గొ న్నారు. ప్రజల ఇళ్లకు వెళ్లి వారి వివరాలు తెలుసుకుని, తన స్వహస్తాలతో ఫారమ్‌లు నింపుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఇక సుల్తానాబాద్‌లో ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటర్లకు సమాచారం అందించడం, దరఖాస్తుల పూరణలో సహాయం చేయడం, సందేహాలను నివృత్తి చేయడం వంటి సేవలను అందిస్తున్నారు. సాయంత్రం పూట, సెలవు దినాల్లో కూడా సేవలు అందించడం వారి ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలు సులభంగా ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం కలుగుతుందని, ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యమని నేతలు పేర్కొన్నారు.


# ఘనంగా మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు





కరీంనగర్/హుస్నాబాద్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు జిల్లాలో అట్టహాసంగా జరిగాయి. కరీంనగర్ నగరంలో పలు డివిజన్లలో కార్పొరేటర్లు, నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కోతిరాంపూర్‌లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు, వైద్య శిబిరాలు, మొక్కల నాటకం, అంగన్వాడీ పిల్లలకు బొమ్మల పంపిణీ వంటి కార్యక్ర మాలు జరిగాయి. తెలంగాణ చౌక్ వద్ద జిల్లా పార్టీ ఆధ్వర్యంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని వేడుకలను నిర్వహించారు. మేయర్ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, తీగలగుట్టపల్లిలో ప్రత్యేక పూజలు చేశారు. పార్లమెంట్ కార్యాలయంలోనూ వేడుకలు జరిగాయి. హుస్నాబాద్ మీర్జాపూర్‌లో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, ఎస్ఐఆర్ కేంద్రాన్ని పరిశీలించారు. గన్నేరువరం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని బండి సంజయ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# అద్విత పాఠశాలలో సాహిత్య క్లబ్ వినూత్న ప్రదర్శన



కరీంనగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): అద్వితీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సాహిత్య క్లబ్ ఆధ్వర్యంలో భాషా--సాహిత్యాల ఆవిర్భావం అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులే రూపకల్పన చేసి నిర్వహించిన ఈ ప్రదర్శన వారి సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, వేదిక నిర్వహణ నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచింది. తెలుగు, హిందీ, ఆంగ్ల విభాగాలు సమన్వయంతో భాషల పుట్టుక, సాహిత్య ప్రస్థానం, వాటి గొప్పతనాన్ని విద్యార్థుల ద్వారా ఆవిష్కరించారు. తెలుగు తల్లి వేషధారణ, మహాకవుల పాత్రధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆంగ్ల సాహిత్యంలోని యుగాలను సృజనాత్మకంగా ప్రతిబి ంబించగా, హిందీ విభాగం హాస్య నాటికతో ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉన్నత తరగతి విద్యా ర్థులు ఆసక్తిగా వీక్షించి అభినందించారు. విద్యార్థుల్లో భాషా ప్రావీణ్యం, సాహిత్యాభిరుచి, నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా అద్వితీ స్కూల్ చేపడుతున్న వినూత్న కార్యక్రమాలకు ఇది మరో మైలురాయిగా నిలిచింది.

# జిల్లాలో అట్టహాసంగా మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు





కరీంనగర్/హుస్నాబాద్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు జిల్లాలో ఘనంగా జరిగాయి. కరీంనగర్ నగరంలోని మేయర్ క్యాంప్ కార్యాలయం, తెలంగాణ చౌక్, పలు డివిజన్లలో కేక్ కటింగ్, ప్రత్యేక పూజలు, అన్నదానాలు, ఉచిత వైద్య శిబిరాలు, అంగన్వాడీ పిల్లలకు బొమ్మల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు, జిల్లా నాయకులు పాల్గొన్నారు. హుస్నాబాద్, సుల్తానాబాద్, ఎల్కతుర్తి, గంగాధర, మానకొండూర్, కరీంనగర్ రూరల్ మండలాల్లోనూ వేడుకలు వైభవంగా జరిగాయి. ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ, రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. బీజేపీ నేతలు మాట్లాడుతూ బండి సంజయ్ సాధారణ కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా ఎదగడం యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని బండి సంజయ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# జిల్లాలో క్రీడా సంస్కృతి పెంపొందించాలి - వి. శ్రీనివాస్ గౌడ్





కరీంనగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): జిల్లా వ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పెంపొందించాల్సిన బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులపై ఉందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శనివారం నిర్వహించిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పోర్ట్స్ యూనివర్సిటీ భాగంగా ఈ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. కోచ్ విశాల్ విద్యార్థులకు వార్మింగ్ అప్, కూల్ డౌన్ వ్యాయామాల ప్రాముఖ్యతను వివరించారు. మరో కోచ్ చిన్నారులకు నిర్వహించవలసిన క్రీడలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించగా, ఫిజియోథెరపిస్ట్ కృష్ణ ప్రసాద్ క్రీడల సమయంలో జరిగే శారీరక గాయాలకు ఫిజియోథెరపీ ద్వారా పరిష్కార మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ కోచ్ రహీం, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, ఎస్జీఎఫ్ కార్యదర్శి బి. వేణుగోపాల్, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, కోచ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన చేనేత కార్యవర్గానికి ఘన సన్మానం



కరీంనగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కమలాపూర్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా బైరి జనార్దన్, ఉపాధ్యక్షులుగా ఖ్యాతం రవీందర్, కోశాధికారిగా మెండు రాంబాబు, డైరెక్టర్లుగా చేరాల సారంగం, బైరి సహదేవ్, చేరాల వెంకట్రాజం, వలస సదానందం, తాటిపాముల ఉపేంద్ర, గుండేటి సరోజన ఎన్నికయ్యారు. చేనేత పారిశ్రామికుల అభివృద్ధి కోసం కృషి చేయాలని నూతన కార్యవర్గానికి సూచిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధిగా హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు చేరాల రోహిత్ పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమాలు



పెద్దపల్లి, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ తన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి అధికారులకు అందజేశారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా, నకిలీ ఓట్లను తొలగించడమే ఈ ప్రక్రియ ఉద్దేశమని ఆయన తెలిపారు. ఇక కరీంనగర్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సమావేశంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు పూర్తి అవగాహనతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర ఎస్ఐఆర్ కమిటీ ఇంచార్జ్ ఎల్. రమణ అధ్యక్షత వహించగా, సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి అర్హులైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# మోడల్ స్కూల్‌లో మాక్ ఎలక్షన్స్





సుల్తానాబాద్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో శనివారం నమూనా ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థుల్లో భారత ఎన్నికల విధానం పట్ల అవగాహన కల్పించడం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, సమర్థవంతమైన పాఠశాల నిర్వహణ కోసం విద్యార్థి నాయకులను ఎన్నుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. గోల్డి బల్బీర్ కౌర్, ఉపాధ్యాయులు కొండయ్య, రవీందర్, శ్రీనివాస్, అనిల్, సంధ్య పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల-కళాశాల తల్లిదండ్రుల కమిటీ ఎన్నిక

సుల్తానాబాద్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల-కళాశాల సుల్తానాబాద్‌లో తల్లిదండ్రుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండవ శనివారం సందర్భంగా నిర్వహించిన విస్తృత సమావేశంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కృష్ణమాచార్య కమిటీని ప్రకటించారు. బందెల రాజశేఖర్ చైర్మన్‌గా, లంక దాసరి భాస్కర్ వైస్ చైర్మన్‌గా, గుండేటి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా, పానుగంటి శ్రీనివాస్, బొంకూరి సురేష్ సహాయ కార్యదర్శులుగా, మహంకాళి శ్రీనివాస్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా గోలి రమేష్, కందునూరి సదయ్య, ఈర్ల వెంకటస్వామి, రమ్యకృష్ణ, అనూష, కాశీపాక భవాని, దేవి లాస్య, సంతోష్, చింతనీ రాజేందర్, మంథని భానుచందర్, కుమారస్వామి తదితరులు ఎన్నుకోబడ్డారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి 100 కోట్ల నిధులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి హెచ్‌ఎండిఏ నుండి 100 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడించారు. శనివారం పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చినట్లు వివరించారు. నందిగామ--నర్సప్పగూడ బీటీ డబుల్ రోడ్డుకు 7.30 కోట్లు, లాల్పహాడ్--చౌదరిగూడ రోడ్డుకు 7.50 కోట్లు, నందిగామ తహసీల్దార్ భవన నిర్మాణానికి 2.25 కోట్లు, నందిగామ, కొందుర్గు మండలాల్లో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి 25 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. జిల్లేడు చౌదరిగూడ మండలంలో ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, గ్రంథాలయ భవనాల నిర్మాణానికి కూడా నిధులు కేటాయించబడ్డాయని వివరించారు. త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రజా పాలనలో అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదేవిధంగా ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో బోగస్ ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ఫరూక్‌నగర్, నందిగామ, కొత్తూరు మండలాల్లో బోగస్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తొలగించేందుకు అధికారులు, నాయకులు సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్యానికి గుడ్డలు పెట్టే బోగస్ ఓట్లను నిర్మూలించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి గౌడ్, చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, చేగూరు ఉపసర్పంచ్ శివశంకర్, కాంగ్రెస్ నాయకులు రమేష్, వేణుగోపాల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణపై అధికారులు సమన్వయంతో పనిచేయాలి - మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్

**హుస్నాబాద్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ సూచించారు. పట్టణంలోని హెల్ప్‌డెస్క్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ప్రజలతో నేరుగా మాట్లాడి ఎన్యూమరేషన్ పత్రాలపై సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఆదేశించారు. సూపర్వైజర్లు, వార్డు ఆఫీసర్లు, బీఎల్వోలు తప్పనిసరిగా విధులకు హాజరై బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనను సహించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యమని, ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని కమిషనర్ మల్లికార్జున్ పేర్కొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమం





**కరీంనగర్ రూరల్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నగునూరు గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జి ఆవుల సునీల్, వరి సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమంలో బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు నమోదు చేసుకోవడంలో సహకరిస్తున్న నాయకులు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సీ.ఎస్ డైరెక్టర్ సాయిల్ల మహేందర్, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దీపక్ తేజ, బూత్ అధ్యక్షుడు సాయిల వినయ్, వరి అజయ్, బీజేపీ నాయకులు హరికృష్ణ రెడ్డి, కూట మునిందర్, హరీష్, సతీష్, కిరణ్ తదితరులు, గ్రామ బీఎల్వోలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం



**హుజురాబాద్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉమ్మడి కరీంనగర్-వరంగల్ జిల్లా స్థాయి స్మారక కబడ్డీ టోర్నమెంట్ హుజురాబాద్‌లో ప్రారంభమైంది. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సొల్లు సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు హాజరయ్యారు. కబడ్డీ క్రీడ శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, క్రమశిక్షణను పెంపొందించే ఆట అని ఆమె పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో 48 జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, హెచ్‌ఎం శోభారాణి, వైస్ చైర్మన్ అంజలి, వార్డు కౌన్సిలర్లు, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు




**హుస్నాబాద్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు ఐలేని మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చినా మూడు సంవత్సరాలు గడిచినా ప్రాజెక్టు పనులు పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాల్లో ప్రాజెక్టు గురించి మాట్లా డుతున్నప్పటికీ పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ 98 శాతం పనులు పూర్తి చేయించారని, కానీ ప్రస్తుతం భూ సేకరణలో ఆలస్యం జరుగుతోందని తెలిపారు. రైతులకు సాగు నీరు అందించకపోతే పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

## అయోధ్య రామమందిరం నిధులపై కాంగ్రెస్ మౌన దీక్ష



**కరీంనగర్ రూరల్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అయోధ్య శ్రీరామమందిరం భక్తుల విరాళాల దుర్వినియోగంపై నిరసనగా కాంగ్రెస్ పార్టీ నేతలు మౌన దీక్ష చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట రామోజీపేటలోని శ్రీరామక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, బస్వరాజు శ్రీనివాస్, మిడిదొడ్డి కపిల్ మాధవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వ విధానాలు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని, హిందూ సమాజాన్ని అవమానపరుస్తున్నాయని నేతలు విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, రామభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిభను ప్రోత్సహించడమే సమాజ అభివృద్ధికి బాట

### - వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధ్యక్షుడు డా. ఎం. చంద్రశేఖర్




**ఆమనగల్లు, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధ్యక్షుడు డా. ఎం. చంద్రశేఖర్ అన్నారు. శనివారం క్లాస్‌మేట్ క్లబ్ తెలంగాణ, వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ (ఆమనగల్లు) సంయుక్త ఆధ్వర్యంలో జెడ్పీహెచ్‌ఎస్ బాయ్స్ ఆమనగల్లులో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్‌సీ టాపర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జయంత్, శృతి, కావ్య, శ్రీజ, హిమబిందు విద్యార్థులకు నగదు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు, మెడల్స్, శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని డా. చంద్రశేఖర్ సూచించారు. విద్యార్థుల ప్రోత్సాహార్థం నగదు సహాయాన్ని కూడా అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పాండు, క్లాస్‌మేట్ క్లబ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆల్లంపల్లి రమేష్ (జీహెచ్‌ఎం), వాసవి ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యదర్శి రామ్మోహన్, డా. వాసు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాస రాఘవేందర్ అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల ఆదరణతో సుంకిరెడ్డి కంటి శిబిరం విజయవంతం




**తలకొండపల్లి, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ప్రముఖ శంకర నేత్రాలయ, చెన్నై వైద్య బృందం ఆధ్వర్యంలో తలకొండపల్లిలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజల విశేష ఆదరణతో శనివారం విజయవంతంగా ముగిసింది. శిబిరాన్ని 7 వేల మందికిపైగా సందర్శించగా, 4,300 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 2,800 మందికిపైగా అర్హులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయగా, కంటి శుక్లాల సమస్యతో బాధపడుతున్న 191 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. వారిలో హాజరైన 153 మంది రోగులకు ఐదు రోజుల పాటు విజయవంతంగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే తన సేవలకు ప్రేరణ అని, పేదలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యానికి దూరం కాకూడదనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఒక వ్యక్తికి కంటిచూపు రావడం అంటే ఒక కుటుంబంలో వెలుగు నింపినట్టేనని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఆరోగ్యం, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సెప్టెంబర్ నెలలో కడ్తల్ మండలంలో ఆరో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని, ఈసారి సేవలు పొందలేకపోయిన వారు ఆ శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. శిబిరాన్ని సందర్శించిన ప్రజాప్రతినిధులు, సర్పంచులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవా కార్యక్రమాలను అభినందిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, శంకర నేత్రాలయ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందాలి

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రతి వైద్య సంస్థ సేవాభావంతో పనిచేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లులో శ్రీశైలం--హైదరాబాద్ జాతీయ రహదారిపై పోస్టాఫీస్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'విహా' మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి రిబ్బన్ కత్తిరించి, జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఓపీ, ఇన్‌పేషెంట్ వార్డులు, అత్యవసర చికిత్స విభాగం, ల్యాబొరేటరీతో పాటు వివిధ వైద్య సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవలకు తోడుగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన చికిత్స అందించి విశ్వాసాన్ని చూరగొనాలని సూచించారు. 'విహా' మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ ఆదర్శ వైద్య సంస్థగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి మానయ్య, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, మాజీ ఎంపీపీ అనిత విజయ్, మాజీ మండల అధ్యక్షుడు జగన్, ఒగ్గు మహేష్, ఎంగలి ప్రసాద్, అబ్దుల్ అలీమ్, షాబోద్దీన్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఫరీద్, దేవరశెట్టి మహేష్, సురేష్ నాయక్, గౌస్, కుమార్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై బీసీ సంఘం విజ్ఞప్తి



**ఖానాపూర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సంపూర్ణంగా, పారదర్శకంగా పూర్తి చేయడానికి గడువు పెంచాలని బీసీ సాధికారిత సంఘం ఎన్నికల సంఘాన్ని కోరింది. ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇన్‌చార్జి పొలాస నరేందర్ మాట్లాడుతూ ఉద్యోగ, వ్యాపార, వలసల కారణంగా ఇళ్లలో లేని ఓటర్ల నమోదు కోసం అదనపు గడువు అవసరమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లో నిరక్షరాస్యులు అధికంగా ఉన్నందున వారి ఓటు హక్కు కోల్పోకుండా బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇక ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్, బుడగ జంగం వాడలో కౌన్సిలర్ నిమ్మల రమేష్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది. బీఎల్ఓలు, బీఎ ల్ఏలు ఇంటింటికీ వెళ్లి ఫారాలు సేకరిస్తున్నారు. మున్సిపల్ అధికారులు ప్రజలకు దండోరా వేయించి, బీఎల్ఓలు ఇచ్చిన ఎస్ఐఆర్ ఫారాలను రెండు రోజుల్లోగా నింపి సమర్పించాలని సూచించారు. ఆలస్యం చేస్తే ఓటు హక్కు రద్దు అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు త్వరగా స్పందించి నమోదు ప్రక్రియ విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

## రోడ్డు వెడల్పు పనులపై ప్రజల ఆందోళన



**ఖానాపూర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని ప్రజలు గత నెలలో ఆందోళనలు చేసినప్పటికీ ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. స్థానిక ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ హామీ ఇచ్చినా ఫలితం లేకపోవడంతో ప్రజలు స్వయంగా చందాలు వేసి రోడ్డు మరమ్మతులు చేసుకుందామని నిర్ణయించారు. దీంతో స్పందించిన మున్సిపల్ అధికారులు పోలీస్ స్టేషన్ నుంచి సాయిబాబా జంగల్ హనుమాన్ ఆలయం వరకు గల రోడ్డులో గుంతలను కాంక్రీట్ సిమెంట్తో పూడ్చడం ప్రారంభించారు. అయితే ఇది తాత్కాలిక మరమ్మతులేనని, భారీ వర్షాలు పడితే మళ్లీ రోడ్లు గుంతలమయం అవుతాయని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఇకనైనా శాశ్వతంగా రోడ్డు వెడల్పు, డివైడర్ల నిర్మాణం చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**అబ్రమాబాద్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సరూర్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం బి.ఎన్.రెడ్డి నగర్‌లోని బొబ్బిలి దామోదర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అబ్రమాబాద్ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై కొత్త కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గంలో నీల మధుసూదన్ గుప్తా అధ్యక్షుడిగా, వనం వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా, పూరి సాయిబాబు కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల గణేష్ గుప్తా, చింతల రవికుమార్ గుప్తా, అర్థం లక్ష్మయ్య, తాడేపల్లి వెంకటేశం గుప్తా, గందె సురేష్, బిలకంటి కిరణ్, బద్రినాథ్ తదితరులు హాజరై కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. వేలాదిమంది ప్రజలు, స్నేహితులు, బంధుమిత్రులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అధ్యక్షుడు నీల మధుసూదన్ గుప్తా మరియు ఆయన బృందం అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఏరియా ఆసుపత్రి సందర్శించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్



**మిర్యాలగూడ, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శుక్రవారం సందర్శించారు. 37వ వార్డు కాంగ్రెస్ నాయకుడు గుంజా శ్రీనివాస్ కుటుంబంలో జన్మించిన శిశువును పరామర్శించి ఆశీస్సులు అందజేశారు. ఆసుపత్రి వార్డులను పరిశీలించి రోగులు, బాలింతలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. వైద్యులతో సమావేశమై రోజువారీ ప్రసవాలు, ఓపీ రోగుల సంఖ్య, మందులు, మౌలిక వసతులపై సమగ్ర సమాచారం సేకరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రతి రోగికి సకాలంలో చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**బోడుప్పల్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా బీఎల్వోలకు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో అందజేసిన మాజీ కార్పొరేటర్ భూక్యా సుమన్ దంపతులు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, ప్రతి పౌరుడు ఫారాలను నింపి తిరిగి సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్వో శంకర్, బిఎల్ఎ ఎలిగొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు అండగా ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్




**ఆమనగల్లు, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు ప్రేమ్‌నగర్ కాలనీలోని జలాలుద్దీన్ వలీ దర్గా వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌కు ఓటర్ల నుంచి మంచి స్పందన లభిస్తోంది. మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ మాట్లాడుతూ, ఓటరు జాబితా పరిశీలన, ఎన్యుమరేషన్ ఫారాల నింపడం, అవసరమైన పత్రాలపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రతి అర్హ ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శనివారం హెల్ప్ డెస్క్ ప్రారంభమైన తొలి రోజే సుమారు 250 మంది ఓటర్లు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారని తెలిపారు. ఓటర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ ఖురేషి, హైమద్, అజీమ్, ఫారుక్, అబ్దుల్ హఫీజ్, షర్ఫుద్దీన్, బాబా, నయూమ్, జిలానీ మియా, మూసా, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు

## 13న ఉచిత కంటి వైద్య శిబిరం



**ఆమనగల్లు, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఈ నెల 13న ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్ విజన్ సెంటర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ పీఆర్ఓ ఎం.ఏ. పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సూచనలు అందించనున్నారని చెప్పారు. అవసరమైన వారికి తదుపరి చికిత్స, శస్త్రచికిత్సలపై కూడా మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఆమనగల్లు మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కంటిచూపు మందగించడం, కంటి మసక, ఇతర కంటి సమస్యలతో బాధపడుతున్న వారు తప్పకుండా శిబిరానికి హాజరుకావాలని సూచించారు. శిబిరానికి వచ్చే వారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్ వివరాలను వెంట తీసుకురావాలని పీఆర్ఓ ఎం.ఏ. పాషా విజ్ఞప్తి చేశారు.

## సత్యనారాయణ స్వామి వ్రతాలు శుభఫలితాలను అందిస్తాయి



**- గంప వెంకటేష్ గుప్తా**

**ఆమనగల్లు, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించడం వల్ల కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, మానసిక ప్రశాంతత నెలకొంటాయని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. శనివారం కడ్తాల్ మండలంలోని హన్మాస్‌పల్లి గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో కంబాలపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతానికి ఆయన పీఏసీఎస్ డైరెక్టర్ జోగు వీరయ్యతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ దైవచింతన మనిషికి మానసిక ప్రశాంతతను ప్రసాదించడంతో పాటు జీవితంలో సానుకూల మార్పులకు దోహదపడుతుందన్నారు. స్వామి వారి అనుగ్రహంతో కుటుంబాల్లో శాంతి, సౌభాగ్యం, అష్టైశ్వర్యాలు వెల్లివిరుస్తాయని, ప్రతి ఒక్కరూ ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొని ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నవమోహన్ గుప్తా, నాయకులు రమేష్, శివ, రామకృష్ణ, పోతుగంటి రామకృష్ణ, బోర రఘు, అశోక్, ప్రశాంత్, రాజు, మల్లేష్, రవి, మహేందర్, భజన మండలి సంఘం అధ్యక్షుడు బాచిరెడ్డి వెంకటరెడ్డి, బ్రహ్మం, సిద్ధిగారి సురేష్, అమృతం పాండు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మర్రిగూడ మండల అధ్యక్షునిగా నాగిళ్ల మారయ్య



**మర్రిగూడ, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మర్రిగూడ మండలంలోని చెర్లగూడెం గ్రామానికి చెందిన నాగిళ్ల మారయ్యను బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షునిగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు రవిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపర్తి ఈశ్వర్ ముఖ్య అతిథిగా, రవీందర్ నాయక్, లింగంపల్లి యాదగిరి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఐతరాజు ఆభయంధర్, బొట్ట శివ నాగిళ్ల మారయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగిళ్ల మారయ్య మాట్లాడుతూ బహుజన సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.

## సోలిపూర్ వద్ద ఇటుకల లారీ బోల్తా



**షాద్‌నగర్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సోలిపూర్ చెర్లతండా సమీపంలో ఇటుకలతో నిండిన లారీ బోల్తా పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. బాలానగర్ నగర్ నుండి షాద్‌నగర్ వైపు వస్తున్న లారీ స్టీరింగ్ ఊడిపోవడంతో అదుపు తప్పి రోడ్డుపక్కకు పడిపోయింది. లారీలో ఉన్న కార్మికుల్లో ఒకరికి తలకు గాయం కావడంతో అంబులెన్స్ సహాయంతో ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తు ప్రమాదం జరిగిన సమయంలో రోడ్డుపై వాహన రాకపోకలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికులు వెంటనే సహాయం అందించగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

## ధర్మపురిలో మంత్రి లక్ష్మణ్ కుమార్ సుడిగాలి పర్యటన



**ధర్మపురి, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ధర్మపురి మండలంలోని నక్కలపేట్, దోనూర్, తీగలధర్మారం గ్రామాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి సాగునీటి పరిస్థితులను పరిశీలించిన మంత్రి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీరు సకాలంలో అందేలా కెనాల్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అవసరమైన మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. తీగలధర్మారం గ్రామంలో లబ్ధిదారురాలు నూతనమ్మ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి నాణ్యమైన గృహాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## ప్రతి అర్హ ఓటరు ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలి

**- కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు యాదవ్**



**ఆమనగల్లు, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి అర్హ ఓటరు తన ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా నింపి సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని ఆమనగల్లు మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు యాదవ్ సూచించారు. శనివారం జంగారెడ్డిపల్లి 4వ వార్డు పరిధిలోని పోలింగ్ బూత్ నంబర్–204లో జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓ సికిందర్, బీఎల్ఏలు జంతుక రమేష్, జంతుక అల్లాజీతో కలిసి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు నింపే విధానంపై అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి కుటుంబం పూర్తి వివరాలతో ఫారాలు నింపాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఈ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత - వెంకటాపురం శివ



**ఆమనగల్, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వెంకటాపురం శివ అన్నారు. శనివారం ఆమనగల్ మండలంలోని గౌరారం గ్రామం 211వ పోలింగ్ బూత్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బీఎల్వోతో కలిసి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకుని సరిచేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తమ వివరాలను ధృవీకరించుకోవాలని కోరారు. మరణించిన వారి పేర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ వంటి అంశాల్లో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అవసరమైన సహాయం అందించేందుకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వెంకటాపురం శివ పేర్కొన్నారు.

## కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఆవేదన

**దేవరకొండ, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** డిండి మండలం ఎలకుర్తి జైపాల్ గార్డెన్‌లో ఏఐటీయూసీ 8వ మహాసభలు జరిగాయి. జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల జీవితం మారలేదని, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ అమలు నోచుకోక శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ప్రభుత్వ ఆసుపత్రి, గ్రామ పంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల కోసం సాధించిన 44 చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చిందని మండిపడ్డారు. ఈ సంద ర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో రామ స్వామి, తూమ్ బుచ్చిరెడ్డి, నూనె వెంకటేశ్వర్లు, కనకాచారి, లిం గమయ్య, దేవయ్య, జవహర్ లాల్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మర్రిగూడ, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మర్రిగూడ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శనివారం సంద ర్శించారు. ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. ఆలయ నిర్మాణం వేగవంతం కావాలని, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పనులు నాణ్యతతో సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వీరమల్ల శిరీష, నాయకులు లోకేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాదకర విద్యుత్ వైర్ల తొలగింపుకు వినతి





**కల్వకుర్తి, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఇండ్లపై నుండి వెళుతున్న ప్రమాదకర విద్యుత్ వైర్లను వెంటనే తొలగించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికు విజ్ఞప్తి చేశారు. సీనియర్ న్యాయవాది మల్లేపల్లి జగన్ మాట్లాడుతూ, వైర్లు ఇండ్లకు అతి దగ్గరగా ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, వర్షాకాలంలో షాక్, షార్ట్‌సర్క్యూట్ భయం ప్రజలను వెంటా డుతోందని తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే ఈ సమస్యను ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఆయన మాట తప్పక నిలబెట్టుకుంటారని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఆసుపత్రి నిర్మాణం, డబుల్ బెడ్రూం ఇళ్లు, నాలుగు లేన్ల రోడ్డు, పెన్షన్లు, సిసి రోడ్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే ఈ సమస్యను కూడా అత్యంత ప్రాధాన్యతగా పరిష్కరించాలని కోరారు.

## వట్టిపల్లి చేనేత సంఘం అధ్యక్షురాలిగా చెరుపల్లి రాధ



**మర్రిగూడ, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వట్టిపల్లి గ్రామంలో మిశ్రమ చేనేత సహకార ఉత్పత్తి విక్రయ సంఘం ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా సుంకరి చైతన్య ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షురాలిగా చెరుపల్లి రాధ రాధాకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా చెరుపల్లి పరమేశ్వర్, కార్యదర్శిగా సంగెపు వెంకటేష్, కోశాధికారిగా చెరుపల్లి గణేష్, డైరెక్టర్గా చెరుపల్లి సంతోష ఎన్నుకోబడ్డారు. అధ్యక్షురాలు చెరుపల్లి రాధ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, చేనేత వృత్తుల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.

## పంజుగులలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలించిన తహసీల్దార్ ఇబ్రహీం



**కల్వకుర్తి, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో శనివారం తహసీల్దార్ ఇబ్రహీం, ఆర్ఐ అబ్దుల్ రావుఫ్ కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. బీఎల్వోలు సింగపాకుల ఉష, అశోక్, రామమ్మ అలివేలు వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల బిఎల్ఏలు సహకరించాలని తహసీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో దారమోని గణేష్, వేణుగోపాల్, రవి నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లోన్ల పేరుతో పైసా వసూల్ బాధితుల ఆందోళన




**నందికొట్కూరు, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కో-ఆపరేటివ్ సొసైటీ బ్రిలు, పశువుల కొనుగోలుకు లోన్ ఇప్పిస్తామని నమ్మించి రూ.40 లక్షలకు పైగా ప్రజల వద్ద పైసా వసూల్ చేసినట్లు బాధితులు ఆరోపించారు. శాత నకోట, ముచ్చుమర్రి, మిడుతూరు గ్రామాల ప్రజలు ఈ మోసానికి గురయ్యారని, రుణాలు ఇప్పించకపోగా తీసుకున్న డబ్బును కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు తెలిపా రు. నందికొట్కూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేసిన వారు "మా కష్టార్జి తాన్ని దోచుకున్నారు, అప్పు చేసి చెల్లించిన డబ్బును తిరిగి ఇప్పించండి" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు సంవత్సరాలుగా సమస్య పరిష్కారం కాలేదని, దోపిడీకి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, నష్టపో యిన రూ.40 లక్షలకు పైగా సొమ్మును తిరిగి ఇప్పిం చాలని బాధితులు పోలీసులను కోరారు.

## కండల కోసం డబ్బా పౌడర్లు అక్కర్లేదు, న్యూట్రిషనిస్ట్ ప్రకారం ప్రోటీన్ కోసం ఏమేం తినాలో తెలుసా?

ఈ రోజుల్లో చాలా మంది సిక్స్ ప్యాక్ లేదా కండ పుష్టి కోసం జిమ్‌లో గంటల తరబడి కష్టపడుతున్నారు. ఇలాంటి వారికి ప్రోటీన్ చాలా అవసరం. దీంతో చాలా మంది ప్రోటీన్ పౌడర్లు వాడుతున్నారు. అయితే, ప్రోటీన్ పౌడర్లు ఎక్కువగా వాడటం అంత మంచిది కాదు. కొన్ని ప్రోటీన్ పౌడర్లలో లివర్, కిడ్నీలకు హానిచేసే లోహాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే ప్రోటీన్ పౌడర్ స్థానంలో సహజంగా లభించే ఆహారాలు తినాలి. ఆ ఆహారాలేంటో ఇప్పుడు చూద్దాం.

సాధారణంగా ఒక ఆరోగ్యకరమైన వ్యక్తికి వారి శరీర బరువులో ప్రతి కిలోకు 0.8 గ్రాముల ప్రోటీన్ అవసరం ఉదాహరణకు మీరు 60 కిలోల బరువు ఉంటే, రోజుకు దాదాపు 48 గ్రాముల ప్రోటీన్ సరిపోతుంది. జిమ్ చేసేవారికి లేదా క్రీడాకారులకు ఇది 1.2 నుంచి 2.0 గ్రాముల వరకు ఉండొచ్చు. అయితే, ఈ రోజుల్లో జిమ్‌కి వెళ్లేవారు తమ కండల నిర్మాణానికి, రోజువారీ అవసరాలకు ప్రోటీన్ పౌడర్ మీదే ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఇలా సహజంగా లభించే ప్రోటీన్ తీసుకోకుండా పౌడర్ల మీదే ఆధారపడటం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రోటీన్ పౌడర్ల వల్ల ఏవైనా ప్రమాదాలు ఉన్నాయా? ప్రోటీన్ పౌడర్కు బదులుగా ఎలాంటి సహజ ఆహారాలు తీసుకోవచ్చు? అన్న పూర్తి వివరాల్ని క్లినికల్ న్యూట్రిషనిస్ట్ ఎడ్వినా రాజ్ (హెడ్ ఆఫ్ సర్వీసెస్ – క్లినికల్ న్యూట్రిషన్ & డైటెటిక్స్, ఆస్టర్ సిఎమ్ఐ హాస్పిటల్, బెంగళూరు) అందించారు. శరీరానికి అదనపు ప్రోటీన్ అవసరమైన వారికి ప్రోటీన్ పౌడర్ సాయపడుతుంది. కానీ ఇది పూర్తిగా సురక్షితం అని చెప్పలేం. ఆరోగ్యంగా ఉన్నవారు తగిన మోతాదులో తీసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. అయితే, దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ?జీర్ణక్రియ సమస్యలు: ప్రోటీన్ పౌడర్ అతిగా తీసుకుంటే కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపులో అసౌకర్యం, వికారం లేదా విరేచనాలు (డయేరియా) వంటి సమస్యలు రావచ్చు. కృత్రిమ పదార్థాలు: కొన్ని రకాల ప్రోటీన్ పౌడర్లలో చక్కెర, కృత్రిమ స్వీట్నర్లు, కెఫిన్ లేదా అదనిక పడని ఇతర పదార్థాలు కలపవచ్చు. నాణ్యత లోపం: మార్కెట్లో దొరికే కొన్ని నాణ్యత లేని, గుర్తింపు లేని ప్రోటీన్ పౌడర్లలో సీసం, ఆర్సెనిక్ వంటి భార లోహాలు లేదా లేబుల్‌పై రాయని ఇతర ప్రమాదకర రసాయనాలు ఉండే ప్రమాదం ఉంది. అవయవాలపై ప్రభావం: కిడ్నీ సమస్యలు, లివర్ వ్యాధులు ఉన్నవారు చాలా



జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఎక్కువ ప్రోటీన్ తీసుకోవడం వల్ల ఈ అవయవాలపై అదనపు భారం పడుతుంది. ముఖ్య గమనిక: ప్రోటీన్ పౌడర్లు అనేవి పప్పులు, పాలు, గుడ్లు, చేపలు, చికెన్ వంటి సహజ ఆహారానికి ప్రత్యామ్నాయం కావు. మంచి బ్రాండ్‌ను ఎంచుకుని, పరిమితంగా వాడుకుంటే నష్టాల్ని తగ్గించుకోవచ్చు. నిపుణులు ప్రోటీన్ పౌడర్లను పూర్తిగా "వద్దు" అని చెప్పరు, కానీ అవసరమైతేనే, జాగ్రత్తగా వాడాలని సలహా ఇస్తారు. అథ్లెట్లు, వృద్ధులు, ఆహారం ద్వారా సరైన ప్రోటీన్ తీసుకోలేని వారికి ఇది ఉపయోగపడుతుంది. అయినప్పటికీ, నిపుణులు సహజ ఆహారానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే: ?పోషకాల లోపం: సహజ ఆహారంలో ప్రోటీన్‌తో పాటు విటమిన్లు, మినరల్స్, ఫైబర్ (పీచు పదార్థం), ఆరోగ్యకరమైన కొవ్వులు లభిస్తాయి. కానీ ప్రోటీన్ పౌడర్లలో ఇవి ఉండవు. ఆరోగ్యానికి హానికరం: సరిగ్గా పరీక్షించని పౌడర్లలో చక్కెరలు, రసాయనాలు ఎక్కువగా ఉండి, ఆరోగ్యానికి హాని చేయొచ్చు. అపోహలు: కేవలం సప్లిమెంట్ల పైనే ఆధారపడితే, సమతుల్య ఆహారం ప్రాధాన్యతను ప్రజలు మర్చిపోయే ప్రమాదం ఉంది. అందుకే, నిపుణులు మంచి క్వాలిటీ ఉన్న ప్రొడక్ట్‌ను ఎంచుకుని, రోజువారీ పోషకాహారంతో పాటు కేవలం ఒక అదనపు సప్లిమెంట్‌గా మాత్రమే దీనిని వాడాలని చెబుతారు. అంతేకాకుండా ప్రోటీన్ పౌడర్లు ఎక్కువగా తీసుకుంటే కిడ్నీ, లివర్లపై అదనపు భారం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

చాలా మందికి ప్రోటీన్ పౌడర్ల అవసరం లేకుండానే సహజ ఆహారం ద్వారా తగినంత ప్రోటీన్ అందుతుంది. అందుకోసం ఏమేం ఆహారాలు తీసుకోవచ్చో తెలుసుకుందాం. ?శాకాహారుల కోసం: పాలు, పెరుగు, పన్నీర్, చీజ్, పప్పుధాన్యాలు, శనగలు, రాజ్మా, సోయాబీన్స్, టోఫు, సోయా పాలు అద్భుతమైన ప్రోటీన్ వనరులు. మాంసాహారుల కోసం: గుడ్లు, చేపలు, చికెన్, లీన్ మీట్ (కొవ్వు లేని మాంసం) గింజలు అందిస్తాయి.

## మృతుడి కుటుంబానికి అండగా ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండలం పాతకోట తండాకు చెందిన వద్యావత్ ఘాసి జూలై 8న అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి శనివారం కుటుంబాన్ని పరామర్శించి ?3,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలివేలు జీర్య నాయక్, వార్డు సభ్యులు వి. శ్రీను నాయక్, వద్యావత్ నర్సింగ్ నాయక్, యువత నాయకులు కొర్ర శ్రీను, వి. గోపాల్, కొర్ర హన్మ, పి. నరేష్, కేతవత్ భాస్కర్, కె. జయేందర్, కె. రాజు, కె. గోపి, కె. హరి, కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి ఎస్పీ సునీల్ షోరాణ్



**నంద్యాల, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ హెచ్చరించారు. నకిలీ ఏపీకే ఫైల్స్, అనధికార లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఇన్వెస్ట్‌మెంట్ టాస్క్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్బీఐ గుర్తింపు లేని లోన్ యాప్స్ వ్యక్తిగత సమాచారం దొంగిలించి బ్లాక్‌మెయిల్ చేస్తాయని ఆయన హెచ్చరించారు. పోలీసులు, బ్యాంక్ అధికారులు ఎప్పుడూ ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్ అడగరని గుర్తుంచుకోవాలని, తెలియని వీడియో కాల్స్ ఎత్తకూడదని, లింకులు క్లిక్ చేసే ముందు నిజమైనవో కాదో సరిచూడాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే మొదటి 24 గంటల్లోనే ఫిర్యాదు చేయాలని, జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 లేదా ద్వారా సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా 112, 100 నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.

## ఎస్ఐఆర్--2026ను వేగవంతంగా పూర్తి చేయాలి కలెక్టర్ రాజకుమారి



**నంద్యాల, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం నంద్యాల పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్ఐఆర్--2026 కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారమ్‌ల డిజిటలైజేషన్, డేటా అప్‌లోడ్, పత్రాల ధృవీకరణ తీరును పరిశీలించారు. ప్రతి ఫారమ్‌ను జాగ్రత్తగా పరిశీలించి ఎలాంటి పొరపాటు లేకుండా నమోదు చేయాలని, నిర్దేశిత కాలపట్టికలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల వివరాల ఖచ్చితత్వం అత్యంత కీలకమని, చిన్న నిర్లక్ష్యం కూడా ఎన్నికల జాబితాపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ఫీల్డ్ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతిరోజూ లక్ష్యాలను పూర్తి చేయాలని, పెండింగ్ లేకుండా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, విశ్వసనీయమైన ఓటరు జాబితా అందించడమే లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 916 కేసుల పరిష్కారం



**నందికొట్కూరు, జూలై 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జ్ ఏ. శోభారాణి, జూనియర్ సివిల్ జడ్జ్ వి. దివ్య ఆధ్వర్యంలో రెండు బెంచులలో కేసుల విచారణ జరిగింది. మొత్తం 916 కేసులు పరిష్కరింపబడ్డాయి. వీటిలో ప్రీ బార్గైన్ కేసులు 811, క్రిమినల్ కేసులు 28, ఎమ్‌వీ యాక్ట్ కేసులు 7, ఎక్సైజ్ కేసులు 33, సివిల్ మరియు ఆస్తి తగాదాలు 11, బ్యాంకు కేసులు 14 ఉన్నాయి. ఈ విజయవంతమైన లోక్ అదాలత్‌కు సహకరించిన బార్ అసోసియేషన్ న్యాయవాదులు, నామినేటెడ్ మెంబర్స్, పోలీస్ అధికారులు, విద్యుత్ అధికారులు, పత్రికా విలేకరులు, కక్షిదారులకు జడ్జీలు కృతజ్ఞతలు తెలిపారు.

# నీలగిరి సాహితీసంగమం-13

## శీర్షిక-వానచినుకు

ఆ.వె.వసుధ తాపమందె వాడైన గ్రీష్మాన
వానచినుకు పడిన పరిమళించె
మేఘ చయము గ్రమ్మి మిక్కిలి
ధ్వాంతమై
నీలకృష్ణునివలె నింగి నడచె.
తే.గీ..కనుల కాయలుగాచగా మినుక
ుటాశబెదురుజూపులు చూచుచు కదలు
వారుమూలనున్నట్టి నాగలిన్ మొదలు
తుడిచి
అన్నదాతయె సిద్ధమౌ నవనిలోన.
ఆ.వె.నేలతడిసినంత మేలని తలపోసి
దుక్కిదున్నురైతు చక్కగాను
విత్తునాటువేళ చిత్తాన మురియును
వానచినుకు పెంచు వైభవమ్ము.
తే.గీ.వాన వల్లప్ప లాడుచు బాలురెల్ల
మేనుతడియగ జలముల మించితిరుగు
కాగితపు పడవలవీడి
సాగుచుంద్రు
వానచినుకులు మనకిడు వైభవమ్ము.

-అవధానిని.గాయత్రీదేవి.

## సమయము (రుబాయిలు.)

ఘడియ ఘడియ కచ్ఛితముగ
కదలు చుండు
కాలమందు.గడియారము గం
టగంట కొట్టుచుండు కాల మం
దు .పరమాత్ముని రూపమైన
సమ యం బును గమనింపుచు
విజ్ఞతతో నీవె ప్పుడు
మెల్గుచుండు కాలమ ందు.//
పక్షులెల్ల సమయంబును
పాటించును చిత్రంబుగ.పశు
వులెల్ల విపత్తులను సూచించును
చిత్రంబుగ. ప్రకృతిలోని
జీవతతికి తెలియుచుండు
కాలమ హిమ.మనుజజాతి
బద్ధకముగ జీవిం చును
చిత్రంబుగ.//సత్యంబును శీఘ్ర
ముగా తెలిసికొనగ
మేలుకలుగు.
ధర్మముగా ధరణిపైన
జీవింపగ మే లుక
లుగు.మంచిపనులు చేయుచు
ం డి కాలంబును గౌరవించి
మానవుడా! నీతితోడ
పయనింపగ మేలుక లుగు.//

టి. వి. యెల్. గాయత్రి.
పూణే. మహారాష్ట్ర.

## శ్రీ మాత్రే నమః.
## ఉత్పలమాల

సీతమ పెండ్లి చూడ కురిసెన్
మనమందున హర్షవర్షముల్
శ్రీతనరారు భూమిజను చేకొన
రాముడు విల్లు నెత్త ని
ర్ఘాతరవమ్ముతో ధనువు
ఖండములయ్యె సురల్ సభాసదుల్
జోతలు పెట్ట సీత
శిరసున్ వడి
దించెను సిగ్గులొల్కుచున్

పేరి భార్గవి

## తే. గీ

సహనమే మనుజులకిచ్చుసాహసమ్ము
ఓర్పు తోడ చేయు పనులే
నేర్పుపెంచు
సహనమే యాయుధమ్మాయె
జాతిపితకు
సహనమే కద యాంధ్రులసహజ
గుణము.
తే గీ
నేడు మానవబంధాలనెశీచి చూడ
బెల్లమున్నచో చీమలె పెరుగునట్లు
ధనముతో ముడిపడి పోయె తరచు
గాను
చోద్యమదియె కాల మహిమ చూడ
తరమ.
తే. గీ
పరమ పావని గంగమ్మ పరుగు
తీయ
రాచ ఠీవితో సాగుచు రంజిలుచును
విశ్వనాధువైభవమునే వేయి నోళ్ల
పొగుడుచున్నట్లుపరవళ్లు త్రొక్క
సాగె!

డా జి భవానీ కృష్ణమూర్తి

## శ్రీ శైల మహాత్మ్యం

సీసం:
కాటికాపరినీవె నీటికాపరినీవె
కూటికాపరినీవె గురు గుహేశ!
కాశిదోచినదొంగ గంగలోమునగంగ
మాకు పోవును బెంగ మారవైరి!
హరహరా! శివశివా! యనగ
బ్రోవగ రావ!
భువిని నిక్కపు త్రోవ? భూతనాథ!
పరమేశ! దరహాస నిరత శోభిత
వాస!
దురిత సంగత నాశ! కరుణభాస!
ఆ. వె:
గిరిజ హృదయ భృంగ ! శరణార్తి
సత్సంగ!
సకలదోష భంగ!శంభు లింగ!
నంది వాహన!శరదిందు
సౌందర్యాంగ !
మమ్ముగావుమయ్య మల్లినాథ!!

డా. యర్ర హరి కిషన్,
తుంగతుర్తి

## వర్షం

వర్ష ఋతువు రాగానే
కర్షకమోము వికసించు కాడెద్దులుతో
హర్షమతిశయించునికన్
వర్షపునీటతడవంగ వరిసేద్యములో
కురిసి జలధారలు మెయిలు
మురిపించదదేమి వర్షము తరువులూగన్
ధరణి మొలకలూరంగన్
సరిగమల కలరవములపస చెవులదూరన్
ఋతుపవన ధాటికి తరలు
వెతలనిలను నింపి మబ్బు వెండి తరగలపై
మెతుకులు దొరకవు తినుటకు
పతనపుటంచునకు దొర్లు పౌర సమాజం

వేమూరి హనుమంతరావు
హైదరాబాద్

## శీర్షిక: వానజల్లు

వానజల్లు ఒక వరాలజల్లు
ఆగమనంతో సువాసన వేదజల్లు
చేస్తుంది పుడమికి ప్రణమిల్లు
తడిసిన మట్టితో పిల్లలు చేస్తారు
బొమ్మరిల్లు
వానజల్లు ఒక వరాలజల్లు
వస్తునే తేస్తుంధీ నింగిలో హరివిల్లు
ఆకాశమంత వెండి మబ్బులు
తారసిల్లు
ఉరుములు మెరుపులతో భీకరిల్లు

సంగీత కరీంనగర్

## అంశం: వివేకానందుడు

భారత భారతి పుత్రుడు
కారణజన్ముడు! తెలిపె చికాగో
సభలోజోరుగ హిందూ ధర్మపు
సారమునంతయు దెలుపగ
చప్పట్లాయెన్!యువతను
మేల్కొల్పిన ఘననవయువకుడు
మన నరేంద్ర నాథుని
గనరే!జవసత్వములను పంచెను
రవళించిన తత్వవేత్త! రక్షగ
నిలిచెన్!అన్ని మతంబుల
సభలోమిన్నంటెను తనదు వాణి
మేఘము
వోలెన్అన్నా!అక్కా!యనుచును
విన్నాణము బంచిబెట్టె! విశ్వము
జూచెన్!

వరలక్ష్మి యనమంద్ర
అద్దంకి, ప్రకాశం జిల్లా

## శీర్షిక:స్వప్న ప్రకరణము 7

ఆ వె
అహము జరుగు పనుల నాకర్షితంబయి
కనిన వాని రేయి కలలయందు
సిద్ధి యుండబోదు జిజ్ఞాస కలలకు
మైక మందునుండి మనసు లోన
ఆ వె
మంచి చెడులు రెండు మనుజునందున
నుండు
కలలు మంచి చెడులు కలుగుచుండు
కలుగు మంచి వాని కయిన చెడ్డ కలలు
చెడ్డవాని కలలు చెడుగు కావు
ఆ వె
కలల ఫలితములను పలికిరి పలువురు
నొకరి భావమొకరి కొప్పబోదు
కలల ఫలితమెరుగ కనుగొందుమేగాని
ఎంతవరకు జరుగు నేరి కెరుక

సత్యనారాయణ బొలిశెట్టి,
హైదరాబాద్

## బుద్ధి మార్చుకో

సీ!!
విద్యార్థి లోకమ్ము విలువలన్
మరచుచు
విహరించు చుండిరి వీధులందు!!
ప్లాస్టిక్కు భూతమున్ పట్టి తరుమ
లేక
నోరుమూసు కొనిరి నుడువలేక!!
ఓట్లకు నోట్లను ఓటర్లు కోరుచు
అవినీతి నేతలన్నాదుకొనిరి!!
ఉద్యోగులెల్లను ఉన్మాదులుగ మారి
లంచాలు గుంజిరి వంచకులయి!!
తే!!గీ!!
సమసమాజాభి వృద్ధికి సత్వరముగ
చిన్న పెద్ద యనక సేవ చేయవలెను!
బాధ్యతలు మరవక నేడె పాటుబడగ
తెలుసుకోవయ్య కృష్ణయ్య
తెలివితోడ!!

గద్దం కృష్ణారెడ్డి.రేపాల సూర్యాపేట!!

## విద్య

తే.గీ.
చదువు సంస్కారమును నేర్పి జ్ఞాన
మొసగి
తిరమగు నడత నేర్పెదు దిశను
జూపి
విశ్వమందు మెలగు రీతి విద్య తెలిపి
తీర్చిదిద్దును మనుజుల తిరము
గాను
తే.గీ.
చదువు నేర్చిన మనుజుడే
సాధుమతిగ
సత్య మార్గము చూపెడి శక్తి గలిగి
గర్వమును వీడి నమ్రత కలిగి
యుండి
చక్క నైన వ్యక్తి యగును
సంఘమందు..
తే.గీ.
విద్య నేర్వని మనుజుడు విలువ లేక
పరుల నాశ్రయించి యెపుడు
బ్రతుకు చుండి
పనులు సల్పగ నగచాట్లు పడుచు
నెపుడు
పనికిరాని వ్యక్తి యనుచు
పరిగణింత్రు

మరిగంటి శ్రీనివాస్

## ఆకాశ హర్మ్యాలు:

మంజరీ ద్విపద :
ఆకాశ హర్మ్యాలు హ్లోద మనుచును
కాంక్రీటు జంగలు గా మార్చి నేడు
పట్టణ మంతయు, వర్షపు జలము
వడిసి పట్టకొనుచు పదిల పరచెడి
మాటయే మరచిరి మనుజులు కృష్ణ!
జలవనరులు జూడ జాడయే లేక.
కంఠమెండుకు
పోయి గగ్గోలు పెట్ట
ఫలిత మెటులవచ్చు
వసుదేవ నంద!
మనుజుల బుద్ధిని
మార్చుము కృష్ణ!
చెట్లను నరకక చెట్లను నాటి,
ప్లాస్టికు వస్తువు వాడుక నిలిపి
ప్రకృతిని రక్షించ
ప్రజల మనమున
సద్బుద్ధి నింపుము
శంఖ చక్ర ధర!
వేణుగోపాల శ్రీ
బృందావిహారి!

వసుమతీ జగన్నాథం.
హైదరాబాద్.

## “జ్ఞాపకములు’

కం.:
‘జ్ఞాపకములు’ చెల్లింపున
వ్యాపకమై బాధపెట్టు
ప్రశ్నార్ధకముల్,
దాపున పటిష్టమై నిలు
రూపముల పునాదులు వదులుట
కష్టంబౌ.
కం.:
పుస్తక సమమౌ బ్రతుకున్
కస్తూరిని బోలు తావి గలిగిన
పుటలౌ
మస్తిష్కమున గల స్మృతుల్,
న్యస్తమగును క్రొత్త పుటలు నరులకు
వింతై.

కం.:
చిన్నతనపు నాటలఁ గను
గొన్నట్టి మెళుకువలన్ని గురు
బోధలుగన్,
దన్నుగ నిలు మిత్రులవలె
చెన్నుగ కార్యాచరణల సిద్ధికి
స్మృతులై.

వేగరాజు సాయి
వర ప్రసాద్,
హైదరాబాదు

## శీర్షిక: కాలం చేసిన వింత

గర్భాన పుట్టిన ఇద్దరు బిడ్డలు..
ఒకరికి నగరం నిలయమైంది,
ఒకరికి పల్లె మిగిలింది.
నలుగురిలో ఉంటూనే ఒకడు
అనాథలా మారెను..
కన్నవారి నీడలో ఉంటూనే
ఇంకొకడు కష్టాల
పాలాయెను..!ఒకడిని పైసల
వేటలో బంధాలు దూరం
చేశాయి..మరొకడిని కన్నవారి
సేవలో కష్టాలు
చుట్టుముట్టాయి..
కాలం చేసిన వింతేమిటో
గానీ..ఒకరిది సిటీలో ఒంటరి
పోరాటం, మరొకరిది ఊరిలో
కన్నీటి ప్రయాణం..!

శివ రుద్రసముద్రం,
నారాయణపేట.

## స్త్రీ

సూర్యోదయ సుందర కిరణమా
ఇంద్రధనుస్సు వర్ణాల తిలకమా
మాటలమాలికల జలపాతమా
అలుపెరుగని ఉత్సాహమా
ఓపికతో ఒడిసిపట్టిన ఆవేశమా
అన్యాయాన్ని ఎదిరించే ఆరాటమా
నిర్విరామ
కృషిసల్పే సున్నితహస్తమా
కడలికెరటాలమయమైన నయనమా
వ్యధార్తినింపుకున్న
నల్లనిమేఘమా
బడభాగ్నిమిళితమైన
హృదయమా
నిశ్చలసాగరమైన
నిర్మల మానసమా
సుందర దరహాస
మళయమారుతమా
సృష్టి -
ప్రతిసృష్టిలకాధారమా
అమ్మవారి
శక్తికి ప్రతిరూపమా
త్రినేతృడి
యుక్తిలోని
అద్భుత అంశమా...

నల్ల రాజేశ్వరి ,
కరీంనగర్.

## గజల్

ఆషాడం చిత్తడిగా కురిపించెను
వానజల్లు!
తుషారమై ఆకులపై మురిపించెను
వానజల్లు!
ఎండలకే చెట్టు లన్ని ఎండిపోయి
చిగురించక
కారు మబ్బు కమ్ముకొనుచు
దడిపించెను వానజల్లు!
పక్షులన్ని నోరు తెరిచి దాహమంటు
విలపిస్తే
కొమ్మ మీద రెమ్మమీద నర్తించెను
వానజల్లు!
పశువులన్ని గడ్డిలేక తిండి కొరకు
వెదుకుతుంటె
భువిని తడిపి పచ్చగడ్డిమొలపించెను
వానజల్లు!
ఆడపడుచు లరచేతులు గోరింటను
పండుటకే
చెట్టంతా తడపగానె చిగురించెను
వానజల్లు!
ఏరువాక పున్నమందు రైతన్నలు
పొలములందు
మట్టి దున్ని విత్తనములు జల్లించెను
వానజల్లు!
అమ్మ దయను పొందుటకే ఇరుగు
పొరుగు ఆడవారు
బ్రతుకమ్మని గౌరమ్మగ పూజించెను
వానజల్లు!
పవనాలు వీచగానె జగతినంత
హాయినొందె
ఉరిమి ఉరిమి మెరుపులతో
మెరిపించెను వానజల్లు!

కానుకొలను లక్ష్మీ సీత
హైదరాబాద్

## గణపతి కీర్తన

కీర్తన

అందమైన నీ పాదములకు నే
వందనములు చేసెదనయ్యా ...
పల్లవి:- అందమైన నీ పాదములకు నే
వందనములు చేసెదనయ్యా
తల్లి పార్వతి తనయా గణపతి
స్మరియింతును నిను సరిగమల!
అందమైన
చ:- అక్షర పదములు అల్లిక జేసి
మాలగయల్లీ గజవదనా//2//
పల్లవి చరణము పొందుగచేసి
పాటగమలచితి నీ కొరకే!
అందమైన
చ:- వ్రాసిన పదముకు
మధురపు స్వరములు
తోచిన విధముగ నే కూర్చి //2//
రాగము తాళము భావము
తోడను
రమ్యముగను నిను భజియింతు!
అందమైన
చ:- ప్రథమ పూజిత పరమ
దయామయ
ప్రమథగణదిపా పరమేశ//2//
నీదయ కోరుతు నిరతము
వేడుతూ
స్వరార్చన జేయుదు సర్వేశా!
అందమైన

నాగేశ్వర్ పుల్లూరి కవి కాటారం
జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## “మాతృభాష”

గజల్
అమ్మను కమ్మని పిలుపును నేర్పిన
భాషర తెలుగు!
భారతి మెడలో పోతన కైతల
భూషర తెలుగు!
కవిసమ్మేళన అవధానమ్ములు
తెలుగున గజళ్ళు
కవిహాళికులచె సాహితి సేద్యపు
పంటర తెలుగు!
కందుకూరి గురజాడ శ్రీశ్రీల
కలవిన్యాసం!
సంఘం కుళ్ళును కూల్చగ వాడిన
కత్తిర తెలుగు!
కాంతం కథలిల్లాలి ముచ్చట్లు,
బుడుగు గిరీశం
హాస్యపు జల్లుల ముద్దగ తడిపే
వానర తెలుగు!
అన్నమాచార్య గోపన త్యాగయ
నాదోపాసన!
ముక్తికి సులవగు బాటలు వేసిన
పాటర తెలుగు!
నన్నయ తిక్కన పండిత రాయల
భువనవిజయాలు!
దేశబాసలందెంచి
జూడగను లెస్సర తెలుగు!
తీయగ మాగిన
మామిడి చెరకుల రసముగ
కుసుమా!
తేనెల తేటల
మాటల
ధారల పూటర
తెలుగు!

కుసుమ ఉప్పలపాటి
హైదరాబాద్.

## యుద్ధాలకు...

పాదాలకు నడత నేర్పే నాట్యం పెదవుల వంపుకు మాటలు కూర్చే గానం అద్భుతమైన కళాఖండాలకు రూపును ఇచ్చే కరం మనసున
రాగాలను అల్లుకోవాలని అహర్నిశలూ తాపత్రయం మమతల కోవెలగా వెలుగులు విరజిమ్మే కాంతుల కోలాహలం ఆలోచనల పరంపరకు
అడ్డుకట్ట లేకుండా సాగే ఆడంబరం అంబరాన్ని తాకే ఐశ్వర్యాన్ని అండగా అంటిపెట్టుకొని
ఆటాడించే అపర చాణక్యం విజ్ఞానానికి వినయాన్ని జోడించిన మరుక్షణం భూలోక స్వర్గంగా మారే అవకాశం అంతరంగాన ఒదిగే
సహజసిద్ధమైన ప్రేమే అందరికీ తారక మంత్రం యుద్ధాలకు తావులేని పరిష్కారాల పుట్టే మానవ మస్తిష్కం
సరైన రహదారిలో పయనిస్తే చాలు సకలం సానుకూలం
అవయవాల అమరికే అత్యద్భుతం అదుపుతప్పని సంస్కారమే కావాలి ప్రాణప్రదం

శశిశేఖర్ అల్లంకి ఏలూరు

ఆదివారం,
జూలై 12, 2026
RNI - TELTEL/2023/87644
నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక



# మురుగన్ నేపథ్యంలో చిత్రాలు

## తెలుగు, తమిళంలో కార్తికేయుడి నేపథ్యంలో సినిమాలు




దక్షిణాది సినీ పరిశ్రమలో దైవిక, పురాణ గాథల నేపథ్యానికి నయా క్రేజ్ మొదలైంది. ఒకప్పుడు పౌరాణిక కథలకు కేరాఫ్ అడ్రస్‌గా కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలు మళ్లీ అదే బాట పట్టినట్లు తెలుస్తున్నాయి. ప్రస్తుతం తమిళ, తెలుగు సినీ రంగాలలో లార్డ్ మురుగన్ (సుబ్రమణ్య స్వామి) కాన్సెప్ట్ ఒకవైపు భారీ ట్రెండ్‌గా మారుతోంది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రముఖ దర్శకులు, అగ్ర హీరోలు మురుగన్ బ్యాక్‌డ్రాప్‌లో
ప్రతిష్టాత్మక చిత్రాలను ప్రకటించడం సోషల్ మీడియా వ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ ట్రెండ్‌ను మొదటిగా కోలీవుడ్ హీరో శివకార్తికేయన్ ప్రారంభించాడు అని చెప్పవచ్చు. శివకార్తికేయన్ పుట్టినరోజు పురస్కరించుకుని విడుదలైన ఒక గ్లింప్స్ ఇటీవలే అందరి దృష్టిని ఆకర్షించింది. శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో లోకనాయకుడు కమల్ హాసన్ భారీ నిర్మాణంలో, శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'సేయోన్' అనే చిత్రం ఈ మురుగన్ సెంటిమెంట్‌కు పునాది వేసింది. తమిళ ప్రాచీన సంస్కృతి, సాహిత్యంలో కార్తికేయుడిని 'సేయోన్' అని పిలుస్తారు. ఈ చిత్ర గ్లింప్స్‌లో శివకార్తికేయన్ విరుమాండి స్వామి పూనకం వచ్చినట్లుగా, అత్యంత ఊరమాస్ లుక్‌లో పల్లెటూరి జాతర నేపథ్యంలో కనిపించి అభిమానులను అలరించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ యాక్షన్ డ్రామాను అక్టోబర్ లో గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ మరియు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఒక భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ అనౌన్స్ అయింది. ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్ విస్తృతంగా ప్రచారంలో ఉంది. దీంతో ఈ ప్రాజెక్ట్ కూడా మురుగన్ జీవితంపై రాబోతుండడంతో టాలీవుడ్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఈ సినిమా ప్రకటన సమయంలో నిర్మాత నాగవంశీ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ తీవ్ర వివాదానికి దారితీసింది. మురుగన్ స్వామి 'ఉత్తరాదిన జన్మించాడు.. దక్షిణాదిన పూజించబడుతున్నాడు' అంటూ ఆయన పేర్కొన్న వ్యాఖ్యలపై తమిళనాడులో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తమిళులు తమ ప్రాచీన దేవుడైన 'తమిళ్




కడవుల్' (తమిళ దేవుడు) మురుగన్‌ను ఉత్తరాది మూలాలతో ముడిపెట్టడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఎన్టీఆర్ సినిమాపై ఈ రకమైన రాజకీయ, ప్రాంతీయ దుమారం రేగుతున్న తరుణంలోనే, ధనుష్ మరియు వెట్రిమారన్ కాంబినేషన్‌లో 'తమిళ్ మురుగన్' ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్‌లో ధనుష్ ఒక భారీ ఏనుగుపై గంభీరంగా కూర్చొని, చేతిలో మురుగన్ స్వామి యొక్క శక్తివంతమైన ఆయుధం 'వేల్' (ఈటె) పట్టుకుని, ఒక భారీ సైన్యం ముందు తమిళ ప్రజలకు, ఆ నేలకూ రక్షకుడిగా కనిపించారు. అయితే ఒకప్పుడు భక్తిరస చిత్రాలుగా వచ్చిన దేవుళ్ల కథలు, ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో భారీ బ్జడెట్ యాక్షన్ డ్రామాలుగా, అలాగే ప్రాంతీయ అస్తిత్వానికి ప్రతీకలుగా మారుతున్నాయి.

# అఖిల్‌కు హిట్ ఇమ్మని శ్రీవారిని కోరుకున్నా

## లెనిన్ సక్సెస్ మీట్‌లో నాగార్జున




తిరుమల శ్రీవారి దర్శనానికి ఎప్పుడెళ్లినా తాను ఏం కోరుకోనని.. కానీ, ఇటీవల వెళ్లినప్పుడు మాత్రం అఖిల్‌కు మంచి హిట్ ఇవ్వమని కోరుకున్నట్లు నాగార్జున తెలిపారు. అఖిల్ హీరోగా మురళీ కిషోర్ అబ్బూరి తెరకెక్కించిన 'లెనిన్' తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నాగార్జున మాట్లాడుతూ.. అఖిల్‌కు విజయాన్ని ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో టీమ్ అంతా కలిసి కట్టుగా వర్క్ చేసిందన్నారు. సినిమాకు అడగ్గానే వాయిస్ ఓవర్ ఇచ్చిన మా పెద్దబ్బాయ్ తారక్‌కు ధన్యవాదాలు. సరిగ్గా ఏడాది క్రితం 'తండేల్' సక్సెస్‌మీట్‌కు వచ్చాను. ఇప్పుడు 'లెనిన్' ఈవెంట్.. నాగచైతన్య, అఖిల్ ఇద్దరూ నాకు రెండు కళ్లు. 'లెనిన్' దర్శకుడు మురళీ కిషోర్, ఎడిటర్ నవీన్ ఇద్దరూ పనిరాక్షసులు. భాగ్యశ్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రాన్ని అంగీకరించినందుకు ఆ అమ్మాయికి థాంక్స్ చెప్పాలి. సినిమా విడుదలకు ముందు రోజు రాత్రి భాగ్యశ్రీ ఫోన్ చేసి టెన్షన్ పడింది. తాను ఎంతో కష్టపడుతున్నాననీ కానీ, సరైన గుర్తింపు రావట్లేదని బాధపడింది. 'కష్టానికి తగిన ప్రతిఫలం కచ్చితంగా వస్తుందని చెప్పా. అదే నిజమైంది. ఈ సినిమా విజయంలో నాగవంశీ ముఖ్యపాత్ర పోషించారని టీమ్‌కు థాంక్స్ చెప్పారు. ఇక అఖిల్ గురించి మాట్లాడుతూ.. ఏది అనుకున్నా దాన్ని కచ్చితంగా సాధించాలనే తపన చిన్నప్పటి నుంచి ఉంది. ఎంతో ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఇప్పటి వరకూ ప్రతి సినిమాకు వందశాతం న్యాయం చేశాడు. కానీ, హిట్ కొట్టలేకపోయాడు. 'లెనిన్'తో సరైన హిట్ పడింది. ఈ సినిమాకు ముందు ఒక ప్రమాదంలో అఖిల్ చేతికి దెబ్బతగిలింది. చాలా రోజులు చేయి పనిచేయలేదు. మళ్లీ మాములుగా వస్తుందా లేదా అని అందరం టెన్షన్ పడ్డాం. ఆ సమయంలో అఖిల్‌లో చాలా మార్పు వచ్చింది. దేని గురించైనా నిదానంగా ఆలోచించడం నేర్చుకున్నాడు. అదే సమయంలో పెళ్లి అయింది. వాడికంటూ ఓ తోడు వచ్చింది. గుడ్ టైం ప్రారంభమైందనిపించిందని చెప్పారు. అక్కినేని అభిమానులకు నాగార్జున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భాగ్యశ్రీ ..భావోద్వేగం

'లెనిన్'లో అఖిల్‌కు జోడీగా భారతి పాత్రలో నటించి ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా కోసం టీమ్ ఎంతో కష్టపడిందని ఆమె తెలిపారు. తాజాగా ఈ చిత్రం సక్సెస్‌మీట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. తన అభిమానులు తనను నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉన్నారని ఈ చిత్రబృందంతో పాటు వాళ్లందరి వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. హైదరాబాద్ తనకు కర్మభూమి అని చెప్పారు.


# ఓ సుకుమారి ట్రైలర్ విడుదల


'మసూద', 'పరేషాన్' చిత్రాలతో వైవిధ్యమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న తిరువీర్, టాలెంటెడ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'ఓ సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫీల్ గుడ్ మ్యూజికల్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ, ఆ తర్వాత వారి జీవితాల్లో వచ్చే మలుపుల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. తిరువీర్ తన మార్క్ సహజ నటనతో ఆకట్టుకోగా, ఐశ్వర్య రాజేష్ మరోసారి నటన ప్రాధాన్యమున్న పాత్రలో మెరిశారు. భరత్ మంచిరాజు అందించిన స్వరాలు, నేపథ్య సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సున్నితమైన భావోద్వేగాలు, చక్కటి వినోదంతో



# షూటింగ్ లో గాయపడ్డ రాశి ఖన్నా

బిజీ కథానాయిక రాశి ఖన్నా షూటింగ్ సెట్‌లో గాయపడ్డారు. ప్రస్తుతం టాలీవుడ్ కంటే తమిళ్, హిందీ ప్రాజెక్టులపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టిన ఈ బ్యూటీ.. బాలీవుడ్‌లో అక్షయ్ కుమార్, విద్యా బాలన్ ప్రధాన పాత్రల్లో అనీస్ బజ్మీ తెరకెక్కిస్తున్న ఓ భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఒక కీలకమైన యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో రాశి ఖన్నాకు గాయాలయ్యాయి. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. యాక్షన్ సీన్స్ చేస్తున్నప్పుడు దెబ్బలు తగిలినప్పటికీ, రాశి ఖన్నా ఎక్కడా బ్రేక్ తీసుకోలేదు. తన వల్ల షూటింగ్‌కు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో గాయంతోనే ఆ షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఒక ఫీమేల్ యాక్టర్రై ఉండి కూడా డూప్ లేకుండా క్లిష్టమైన స్టంట్స్ చేయడం, గాయపడినా వెనకడుగు వేయకపోవడంతో ఆమె అంకితభావాన్ని చూసి నెటిజన్లు, అభిమానులు సెల్యూట్ చేస్తున్నారు.ఇక తెలుగు సినిమాల విషయానికి వస్తే.. రాశి ఖన్నా ఇటీవల నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మ్యాజిక్ చేయలేకపోయింది. కమర్షియల్‌గా ఈ సినిమా నిరాశపరచడంతో పాటు, ఇందులో ఆమె పోషించిన క్యారెక్టర్‌కు కూడా పెద్దగా స్కోప్ లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ బాలీవుడ్ ప్రాజెక్టులపైనే ఉన్నాయి.






# 'తక్షకుడు' షూటింగ్ పూర్తి చేసిన ఆనంద్ దేవరకొండ..

ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న 'తక్షకుడు' సినిమా షూటింగ్ పూర్తైంది. ఈ విషయాన్ని ఆయన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. నటుడిగా తనకు అత్యంత సంతృప్తినిచ్చిన చిత్రాల్లో ఇదొకటని చెప్పారు. 'మిడిల్ క్లాస్ మెలోడీస్' తర్వాత దర్శకుడు వినోద్ అనంతోజుతో మళ్లీ పని చేయడం ఆనందంగా ఉందన్నారు. కథను, నటుడిని విభిన్నంగా చూసే దర్శకుడు ఆయన అని ప్రశంసించారు. తెలుగు ఫోక్‌లోర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ అంధుడి పాత్రలో కనిపించనున్నారు. గ్రామస్థుల మరణాలకు కారణమైన వారిపై తన పెంపుడు కుక్కతో కలిసి ప్రతీకారం తీర్చుకునే వ్యక్తిగా నటిస్తున్నారు. ఈ పాత్ర తనకు సవాల్‌గా అనిపించిందని, అదే సమయంలో ఎంతో ఆసక్తికరంగా కూడా ఉందని తెలిపారు. లుక్ టెస్ట్ స్కెచ్‌లు, షూటింగ్ సమయంలో తీసిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు.సినిమాలో తనతో కలిసి నటించిన 'బెర్లిన్' అనే కుక్కతో మంచి అనుబంధం ఏర్పడిందని ఆనంద్ తెలిపారు. దర్శకుడు భావోద్వేగాలకు తగ్గట్టుగా సహజమైన యాక్షన్ చేయించారని వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిందని, త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలయ్యే 'తక్షకుడు' ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 24న రామాయణ ట్రైలర్ విడుదల




భారతీయ చిత్ర పరిశ్రమ చరిత్రలోనే భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ'. విడుదలకు ముందే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఇదీ ఒకటి. ఈ మూవీలో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించింది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. కొన్ని వేల సంవత్సరాలుగా ధర్మం, మర్యాద, ధైర్యం, కరుణ అనే ఆదర్శాలతో 'రామాయణం' ఎన్నో తరాలకు స్ఫూర్తినిచ్చింది. మన నాగరికతకు అద్దం పట్టే ఈ గొప్ప ఇతిహాసాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేయబోతున్నాం అని ఇన్‌స్టాలో చిత్రబృందం పోస్ట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవితో పాటు పలువురు అగ్ర తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తీస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు.